ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




ఆదివారం 26 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 32

Sunday 26 April 2026 | Vol.No 28 Issue No .32

హైదరాబాద్ | Hyderabad

పేజీలు: 12+12 | వెల: రూ.1.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

www.visionandhra.in

## సిఎం రేవంత్‌తో పోలీస్ అధికారుల భేటీ



మిగతా 2లో..

## మే9న ప్రధాని మోడీ పర్యటన

**రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు**



హైదరాబాద్,ఏప్రిల్25 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి మిగతా 2లో..

## తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

- జెండా ఊపి ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్25 : హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న మిగతా 2లో..




## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్,ఏప్రిల్25 : గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం మిగతా 2లో..

## మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే

- ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్



కోల్‌కతా,ఏప్రిల్25 : ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను మిగతా 2లో..

# అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం



**ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**27 న రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు**

**ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు**



హైదరాబాద్,ఏప్రిల్25 : బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే మిగతా 2లో..

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

- లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి
- టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్
- మంత్రి సీతక్క వెల్లడి

మిగతా 2లో..



## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

- గణపతి తదితరులు ఇంకా అజ్ఞతంలోనే ఉన్నారు
- తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్,ఏప్రిల్25 : తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మిగతా 2లో..

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

## కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం

- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాణ కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత

హైదరాబాద్,ఏప్రిల్25 : తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు.

### గుంటనక్కలు, తోడేళ్ల మధ్య కెసిఆర్ బందీ,

- మన మనిషి కాదు...మర మనిషిగా మారిన కెసిఆర్,
- బిఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది,
- టిఆర్ఎస్ అధినేత్రి కవిత విమర్శలు




అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు మిగతా 2లో..

## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

- తెలంగాణలో వచ్చేది బిజేపియే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

హైదరాబాద్,ఏప్రిల్25 : కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు మిగతా 2లో..





## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

- రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు
- ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

కోల్‌కతా,ఏప్రిల్25 :ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా మిగతా 2లో..

## అస్వస్థకు గురైన గవర్నర్ నజీర్

- మణిపాల్ ఆస్పత్రిలో పరీక్షలు..డిశ్చార్జ్
- విషయం తెలిసి లోక్‌భవన్‌కు వెళ్లి బాబు పరామర్శ



విజయవాడ,ఏప్రిల్25 : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురయ్యారు. కడుపులో తీవ్ర నొప్పి రావడంతో ఆయనను విజయవాడలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. గవర్నర్ అబ్దుల్ మిగతా 2లో..

## సంస్కరణలకు ముందు..తరవాత దేశాన్ని అధ్యయనం చేశా

- సంస్కరణలకు అనుగుణంగానే విజన్ -2020 అమలు,
- టెక్నాలజీని అందుపుచ్చుకోవడంతోనే ఫలితాలు,
- పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం,
- ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ ,
- టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ అవార్డు అందుకోవడం ఆనందం,
- దీంతో ఎపికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం,
- ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ అవార్డు కార్యక్రమంలో చంద్రబాబు




ముంబై,ఏప్రిల్25 : ఆర్థిక సంస్కరణలకు ముందు.. తర్వాత దేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020 అమలు చేశామని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు హైదరాబాద్ చూస్తున్న అభివృద్ధి ఫలాలు అవేనని అన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ అందించే ప్రతిష్ఠాత్మక ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'పేదరికం నుంచి మిగతా 2లో..

## పెట్రో కొరతపై సిఎం అత్యవసర సమీక్ష

- తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశం
- పెట్రో డీలర్లతో మాట్లాడిన అధికారులు




అమరావతి,ఏప్రిల్25 : రాష్ట్రంలో ఇంధన కొరతతో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూసివేత అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి మిగతా 2లో..



## హైకోర్టు సిజెగా జస్టిస్ లీసా గిల్

- లోక్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు

మిగతా 2లో..

## పెట్రో కొరతపై సిఎం అత్యవసర సమీక్ష

చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో పరిస్థితులు, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై అధికారులతో సీఎం మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు.. ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. తక్షణం స్టాక్ లేని బంకుల వివరాలు అందించాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ సమాచారం పంపించింది. స్టాక్ సమస్య ఉంటే తక్షణం టోల్‌ఫ్రీ నం.1967కు కాల్ చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సూచించారు. టోల్‌ఫ్రీకి ఫోన్ చేసి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏప్రిల్ కంటే పదిశాతం అదనపు సరఫరాకు ఆయిల్ కంపెనీలు అంగీకారం తెలిపాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదిక సమర్పణకు చర్యలు చేపట్టారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించేందుకు అసోసియేషన్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.

## హైకోర్టు సిజెగా జస్టిస్ లీసా గిల్

అమరావతి,ఏప్రిల్25 : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్.. ఆమెతో ప్రమాణం చేయించారు. జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండీగఢ్. అక్కడ కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో పాఠశాల విద్య, ప్రభుత్వ మహిళా కాలేజీలో హ్యూమానిటీస్‌లో డిగ్రీ చదివారు. పంజాబ్ యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తిచేశారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదుచేసుకొని పంజాబ్-హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. సివిల్, క్రిమినల్, రెవెన్యూ, రాజ్యాంగపరమైన కేసుల ద్వారా అన్ని రంగాల్లో అనుభవం గడించారు. సుదీర్ఘకాలం చండీగఢ్‌కు, పలు ప్రభుత్వరంగ బోర్డులకు, కార్పొరేషన్లకు ప్రాతినిధ్యం వహించారు. 2014 మార్చి 31న పంజాబ్-హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఇదిలావుంటే లీసాగిల్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. తొలి మహిళా చీఫ్ జడ్జిగా ఎపికి రావడం గర్వకారణమని అన్నారు.

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లుపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్టాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

## సిఎం రేవంత్‌తో పోలీస్ అధికారుల భేటీ

హైదరాబాద్,ఏప్రిల్25 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐసీసీసీలో సీనియర్ పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. డీజీపీ ర్యాంక్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారులు వి.వి. శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ భాగవత్, చారు సిన్హా, డా. అనిల్ కుమార్, వి.సి. సజ్జనార్ లు కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీరికి డిజిలుగా ప్రమోషన్లు ఇచ్చింది. దీంతో వీరు సిఎం కలిసారు.

## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు ఊరట

అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

## మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే

ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటు న్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింప జేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

## మే9న ప్రధాని మోడీ పర్యటన

అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం. రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

## అస్వస్థకు గురైన గవర్నర్ నజీర్

నజీర్.. బెంగళూరు నుంచి విజయవాడకు రావాల్సి ఉండగా, ఆయన ప్రయాణిస్తున్న విమానం ఆలస్యమైంది. రాత్రి 12 గంటలకు చేరుకోవాల్సిన విమానం ఆలస్యంగా అర్ధరాత్రి 2 గంటల సమయంలో విజయవాడకు చేరుకుంది. అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో తెల్లవారుఝామున సుమారు 4:30 గంటలకు గవర్నర్‌కు కడుపులో నొప్పి ప్రారంభమైంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆయనను ఆస్పత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. వైద్య పరీక్షల అనంతరం మణిపాల్ ఆసుపత్రి నుంచి తన నివాసానికి చేరుకున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్.. జర్నీ ప్రభావం, అర్ధరాత్రి ఆలస్యం కావడం లాంటి చిన్న కారణాల వలన అస్వస్థతకు గురైనట్టుగా తెలుస్తోంది.. అయితే కిడ్నీలో రాళ్లు ఉన్నాయని, ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. గవర్నర్ వైద్య పరీక్షల్లో కిడ్నీలో రాళ్లు ఉన్నట్లు గుర్తించిన వైద్యులు.. శస్త్రచికిత్స ద్వారా వాటిని తొలగించాలని సూచించారు. ఇవాళ ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నాయని చెప్పిన గవర్నర్.. మరోసారి ఆసుపత్రికి వస్తానని చెప్పి వెళ్లిపోయారు.విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోక్ భవన్‌కు వెళ్లారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌తో సీఎం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. స్వల్ప అస్వస్థత కారణంగా గవర్నర్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన విషయం తెలిసి, లోక్ భవన్‌కు చేరుకున్న సీఎం.. గవర్నర్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆర్ఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బిజెపి ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్రరావు అన్నారు. పార్టీకి కేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నారు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.

## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

## సంస్కరణలకు ముందు.. తరవాత దేశాన్ని అధ్యయనం చేశా

బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం. ఈ పథకం ఓ గేమ్ ఛేంజర్. లక్షమంది మార్గదర్శులు.. 10 లక్షల మందిని దత్తత తీసుకున్నారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత చాలా ముఖ్యం. అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా మారుతుందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంసించారు. టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా మరికొన్ని పెట్టుబడులు ఏపీకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తించాలని కోరారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయని.. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. ఇది పెట్టుబడులకు కూడా మెరుగైన సమయమని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాల ద్వారా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి లాంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని వ్యాఖ్యానించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు ఇదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో నారీ శక్తి బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. దక్షిణాది రాష్టాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని ప్రస్తావించారు. నారీ శక్తి బిల్లు అమలైతే మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవని తెలిపారు. ఈ బిల్లు అమలు చేయకపోవడంతో మహిళలు అవకాశాలు కోల్పోయారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పిస్తే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని అభివర్ణించారు. నిబంధనలను సరళీకృతం చేస్తూ పెట్టుబడులను మోదీ ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు. పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తేనే సంపద సృష్టి జరుగుతుందని వెల్లడించారు. మూడు దశాబ్దాల క్రితం జనాభా నియంత్రణను గట్టిగా అమలు చేశామని వివరించారు. ఇప్పుడు జనాభా కొరతను ఎదుర్కొంటున్నామని సీఎం వ్యాఖ్యానించారు. అందుకే ఈ జనాభా నిర్వహణ ప్రక్రియను చేపట్టాలనే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందించామని స్పష్టం చేశారు. డబ్బులు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవచ్చని. కానీ భవిష్యత్తులో జనాభాను సాధించలేమని చెప్పుకొచ్చారు. భారత ఫెర్టిలిటీ రేటు 1.9 శాతం ఉందని.. ఏపీలో అది 1.5 శాతం మాత్రమే ఉందని.. అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తులో జనాభా ఉన్న దేశాలే అత్యంత సంపన్న దేశాలుగా మారుతాయని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకువచ్చి అమలు చేయాలని నిర్ణయించా మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐ÷ూజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ భారీ లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ ఫైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. తొలి ప్రైవేట్ రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయనున్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి కోటకు పంపారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్-1 భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు. 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3ఆ ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉండి.. పూర్తిగా కార్బన్గ÷బైర్ బాడీ రాకెట్. కార్బన్గ÷బైర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300 - 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంతరిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్-1' అని పేరు పెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

హైదరాబాద్,ఏప్రిల్25 : మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ప్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ప్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్షమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటివరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

### గుంటనక్కలు, తోడేళ్ల మధ్య కెసిఆర్ బంధీ,

గుంట నక్కల తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్ అని కల్వకుంట్ల కవిత అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో కవిత తన కొత్త పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేన'గా ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తన జీవితంలో మర్చిపోలేని రోజుగా అభివర్ణించారు. 'నేను అమ్మవారి భక్తురాలిని. నాకు సింగరేణి చాలా ఇష్టం. మీకంటే ఆడబిడ్డలంటే మరింత ఇష్టం. రాష్ట్రంలో అంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20 ఏళ్లుగా తెలంగాణ జాగృతి ఎంతో కీలకంగా పనిచేసింది. బతుకమ్మ పాట వచ్చాక మన సంస్కృతికి ఊపిరి వచ్చింది. ఏమేమి కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో ఆ కలలో నిజం కాలేదు. కేసీఆర్ పాలనలో ఆశించిన ఫలితాలు రాలేదు. బానిస సంకెళ్లు తెగుతాయనుకుంటే రైతులకు బేడీలు ఉద్యమకారులకు కేసులు వచ్చాయి. ఆనాడు పాలించిన కుటుంబంలో నేను ఒకదాన్ని. నాడు జరిగిన తప్పులకు క్షమించమని కోరుతున్నా. తెలంగాణ ప్రజల కలల సాకారం కోసం తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావించింది. రేపటి నుంచి చూస్తారు మా పని ఎలా ఉంటుందో మా పోరాటం ఎలా ఉంటుందో.' అని కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గురించి కవిత సంచలన వ్యాఖ్యల చేశారు. ఆ పార్టీ తెలంగాణ ఆత్మను కోల్పోయిందన్నారు. అమ్మతనంతో పాలన సాగిస్తే ప్రజల కష్టాలు తెలుస్తాయని.. అనేకమంది తెలంగాణ రాష్ట్ర వచ్చిందన్నారు. నీళ్ల కోసం ఒక లక్ష ఇరవై ఒక్క వేల కోట్లు ఖర్చు పెట్టిందని.. 14 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చిందన్నారు. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరన్నారు. ఇప్పుడు కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి అన్నారు. 'ఆ సారు రారు.. గుంట నక్కల తోడేళ్ళ మధ్యలో బందీ అయిన మనిషి కేసీఆర్. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయి మాట్లాడుతున్నారు. కేటీఆర్‌కు ఏమి తెలియదు కాబట్టి మాట్లాడరు అనుకుందాం. కానీ కేసీఆర్ ఎందుకు మాట్లాడట్లేదు. ఆనాడు టీఆర్ఎస్ కోసం, కేసీఆర్ కోసం కొట్లాడిన వాళ్లకు ఏమి దక్కింది? ఇది మన కేసీఆర్ కాదు.. నేను కాళేశ్వరంలో అవినీతి జరిగిందని చెప్పాను. నన్ను బయటకు పంపి.. పందికొక్కులను పక్కన పెట్టుకున్నారు. ఇప్పుడు మనమే ప్రతిపక్షం అవుతాం. రెండేళ్ల తర్వాత మనమే అధికార పక్షం అవుతాం' అని కవిత వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## పాంచజన్యం పూరించిన కవిత

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగుమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి ష్యాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగుణంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్ధత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి.

## నిమ్స్‌లో చికిత్సకు ఎల్ ఓసి 1,50,000 రూపాయల చెక్కును అందచేసిన ఎమ్మెల్యే జిఎస్ ఆర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర)ఏప్రిల్ 25 గొర్లవేడు గ్రామాని చెందిన శ్రీ తోట కొమురయ్య గారికి వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం లోకల్ ఆర్గనైజ్డ్ కేర్ (రూజ) 1,50,000 రూపాయల చెక్కును ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాలపల్లి శ్రీ లిగంద్ర సత్యనారాయణ రావులి గారు స్పందిస్తూ, ప్రజలకు అత్యవసర సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన వారికి ఇలాంటి సహాయం ఎప్పటికప్పుడు అందిస్తామని ఎమ్మెల్యే గారు చెప్పారు.ఈ కార్యక్రమంలో గోర్లవేడు గ్రామ అధ్యక్షుడు, భూపాలపల్లి మండల అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్, టౌన్ అధ్యక్షుడు, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 25 భూపాలపల్లి మండలంలోని వేషాలపల్లి, కాసింపల్లి, గొర్లవేడు, వజినపల్లి, నేరేడుపల్లి, గుడాడ్ పల్లి , కొంపల్లి, పుల్లూరి రామయ్య పల్లి గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు



ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎస్ ఓ,డి ఎం,వ్యవసాయ శాఖ అధికారులు, మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, టౌన్ ప్రెసిడెంట్,జిల్లా ఆర్టీఏ మెంబర్, కౌన్సిలర్లు,స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్సార్



భూపాలపల్లి జిల్లా : భూపాలపల్లి 25 ఏప్రిల్ ( విజన్ ఆంధ్ర) భూపాలపల్లి నియోజకవర్గంలోని శనివారం రోజున భూపాలపల్లి మండలంలోని వేషాలపల్లి, కాసింపల్లి, గొర్లవేడు, వజినపల్లి, నేరేడు పల్లి, గుడాడ్ పల్లి, కొంపల్లి, పుల్లూరి రామయ్య పల్లి గ్రామాలలో పి.ఎ.సి.ఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎస్ ఓ,డి ఎం,వ్యవసాయ శాఖ అధికారులు, మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, టౌన్ ప్రెసిడెంట్,జిల్లా =హా మెంబర్, కౌన్సిలర్లు,స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మలేరియా నియంత్రణపై అవగాహన



జనగామ, ఏప్రిల్25(విజన్ ఆంధ్ర):ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శనివారం జనగామ పట్టణంలో మలేరియా నివారణ మరియు నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నెహ్రూ పార్క్ నుండి బస్ స్టాండ్ ఎక్స్ రోడ్స్ వరకు అవగాహన ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ ర్యాలీని జిల్లా జెడ్పీ సీఈఓ రంగారావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. మల్లిఖార్జున్ రావు, మున్సిపల్ కమిషనర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. కె. మల్లిఖార్జున్ రావు మాట్లాడుతూ మలేరియా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, పూర్తిస్థాయి చికిత్స తీసుకోవడం, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే మలేరియా రహిత భారతదేశం సాధనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో ప్రోగ్రాం అధికారులు, యూపీహెచ్‌సీ మరియు బీడీకే వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ నర్సింగ్ పాఠశాల విద్యార్థులు, కళాజాత బృందం మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు మలేరియా నివారణ, లక్షణాలు, అలాగే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచిత పరీక్షలు మరియు చికిత్స సేవలు అందుబాటులో ఉన్నాయని తెలియజేస్తూ ప్లకార్డులతో అవగాహన సందేశాలను ప్రజలకు చేరవేశారు.

## ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం లో జిల్లా వైద్యాధికారి, సిబ్బంది

భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా మరియు ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ గారు మరియు మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్ గారు మలేరియా వ్యాధి నిర్మూలనపై అవగాహన మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల మలేరియా వ్యాధి వస్తుంది. తీవ్రమైన జ్వరము చలితో కూడుకున్నటువంటి జ్వరము వస్తుంది జ్వరం మలేరియా లో పూర్తిగా మనము నిర్మూలించవచ్చు దీనికి ట్రీట్మెంట్ ఉంటుంది మలేరియా వ్యాధి రాకుండా ముఖ్యంగా మురికిగుంటలో మీరు నిల్వ ఉంచకూడదు దోమతెరలు వాడాలి దోమల పుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలి ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రై డే నిర్వహించాలి జ్వరము అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తలను గాని ఆశా కార్యకర్తలను గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కానీ సందర్శించి రక్త పరీక్షలు చేయించుకోవాలి మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే పూర్తిగా మందులు ఉచితంగా



ఇవ్వబడతాయి. డ్రై డే చేయడం అందరి బాధ్యత అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్ మధుసూదన్ గారు మరియు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్ గారు ఓ డితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మౌనిక గారు మరియు జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి సుధాకర్ జిల్లా ఎకడమిక్ రమేష్ సబ్ యూనిట్ ఆఫీసర్ మరియు హలీం సబ్ యూనిట్ ఆఫీసర్ మరియు జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు తలకోటి పరమేశ్వర్ కాపర్తి పర్తి రాజు ఊరుగొండ గోపికృష్ణ సతీష్ హెల్త్ అసిస్టెంట్లు మరియు మహిళా హెల్త్ అసిస్టెంట్ ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యం

### -రాయిగూడెం 'ప్రజా దర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం /నేలకొండపల్లి ఏప్రిల్ 24 (విజన్ ఆంధ్ర)ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శనివారం రాయిగూడెం క్లస్టర్ పరిధిలో నిర్వహించారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి ముఖాముఖి భేటీ అయ్యారు.గతంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి సరైన వేదిక లేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు అధికారులే ప్రజల



వద్దకు వచ్చి సమస్యలు వింటున్నారని మంత్రి తెలిపారు. "ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరం జరిగే ప్రక్రియ. మీ కష్టాలను వినే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టే ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నాం" అని పేర్కొన్నారు.ప్రజా దర్బార్‌ను కేవలం సభలా కాకుండా, ప్రతి పంచాయతీకి ఒక క్లాస్‌రూమ్ కేటాయించి అధికారులను కూర్చోబెట్టడం ద్వారా సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్పాట్‌లోనే పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే తేల్చేయాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే. గెలిచిన తర్వాత ప్రభుత్వం అందరిది. అడిగిన పని న్యాయమైనదైతే, ప్రజలకు ఉపయోగపడేదైతే తప్పకుండా పూర్తి చేస్తాం" అని మంత్రి వివరించారు. ఈ నియోజకవర్గంలో చేస్తున్న ఈ ప్రయోగం రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అమలు చేయడానికి ఒక నమూనాగా నిలుస్తుందని ఆకాంక్షించారు.ఈనెల 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి సమస్యలను పారదర్శకంగా, వడివడిగా పరిష్కరించి ప్రజలకు మేలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.ప్రజల ఆశీస్సులే నా బలం"మీరు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి నన్ను గెలిపించారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ కష్టాలను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అసాధ్యమైన హామీలు నేను ఇవ్వను కానీ.. మీరు అడిగే సమస్య న్యాయమైనదైతే దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు దోహదం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, ఏప్రిల్ 25,(విజన్ ఆంధ్ర):ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు ఎంతోహదపడుతాయనిమల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఓల్డ్ ఆల్వాల్ లేబర్ అడ్డా, లక్ష్మి కళా మందిర్ దగ్గర వేర్వేరుగా ఏర్పాటు చేసిన చలివేంద్రా లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి గౌడ్, జావిద్, శ్రీధర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, శ్రీనివాస్, జార్జ్, మోసిన్, లింగారెడ్డి, శరణగిరి, జాజుల బాలయ్య, లోకేష్ టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫీజురియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది

### ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ చింతల పవన్ కుమార్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ఏబీవీపహుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల కై పాంప్లెంట్ విడుదల చేసి ఉద్యమ కార్యాచరణను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర హాస్టల్ కో కన్వీనర్ చింతల పవన్ కుమార్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలనే సదుద్దేశంతో తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నది అని, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై ప్రైవేట్ విద్యాసంస్థలు గౌరవ హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ప్రభుత్వాన్ని ఈ పథకం అమలుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాలని పదే పదే అడిగినప్పటికీ కౌంటర్ దాఖలు చేయని కారణంగా "ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసుకోవచ్చని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది." ఇది ఒక రకంగా చెప్పాలంటే ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా ఇలాంటి నిర్ణయానికి కారణం అయింది అని అన్నారు లక్షలాది మంది పేద విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మా, లా, మెడిసిన్ లాంటి కోర్సులు చదివి దేశ విదేశాల్లో స్థిరపడి వారి



కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నారంటే దానికి కారణం "ఫీజు రీయింబర్స్మెంట్ పథకం" అని, ప్రతీ యేట 14 లక్షల మంది విద్యార్థులు ఈ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పై ఆధారపడచదువుకుంటున్నారు అని ఆయా కోర్సులలో ప్రభుత్వ హామీ మేరకే ఫీజు రీయింబర్స్మెంట్ వస్తుందని అడ్మిషన్లు పొందారు కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వ తీరుతో విద్యార్థిలోకం అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది అని వాపోయారు 10000 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయకపోవడమే కాకుండా, ఇప్పుడు మొత్తమే ఈ స్కీం కి "మంగళం"పాడాలని ప్రభుత్వం చూస్తున్నది అని అన్నారు ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఫీజురియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయడానికి కృషిచేసి విద్యార్థుల లోకాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనిహెచ్చరించారు. కార్యక్రమంలోసిద్ధిపేట జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, హుస్నాబాద్ నగర సంయుక్త కార్యదర్శి అంజి, విరాట్, శశి కుమార్, మణికంఠ, పూర్ణ చందర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ గా ఉత్తమ్ ఠాకూర్‌నియామకం

మల్కాజిగిరి, ఏప్రిల్ 25,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఉత్తమ్ ఠాకూర్ ని, టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ గా నియమితు లైనారు. ఈ మేరకు శనివారం ఆయనకు, టీపీసీసీ లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం ఆశోక్ గౌడ్ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ ఠాకూర్ మాట్లాడుతూ తాను చేసినసేవలను గుర్తించి తనకీ ఈ పదవి బాధ్యతలు రావడానికి అవకాశం కల్పించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.




## విద్యా చట్టం కోసం చలో హైదరాబాద్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 25 తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో “చలో ఇందిరా పార్క్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, విద్య హక్కు చట్టం ▪ 2009 అమలు కోసం హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో భారీ స్థాయిలో ధర్నా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు అధ్యక్షత వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులు లక్షలాదిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా నుండి కూడా భారీగా తరలిరావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పిలుపునిచ్చారు.

ప్రస్తుతం ఎల్కేజీ సీటు పొందాలంటే లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పుస్తకాలు, యూనిఫామ్, బెల్ట్, బూట్లు తదితరాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రులను దోచుకుంటున్నాయి. ఈ భారాన్ని భరించలేక ప్రజలు అప్పులపాలు అవుతూ, తమ ఆస్తులు అమ్ముకునే దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ విద్యా దోపిడీ ఇప్పటికే ఆగిపోయేదని, కానీ పాలకుల అండదండలతో విద్యా మాఫియా రెచ్చిపోతుందని రవి పటేల్ విమర్శించారు. విద్య హక్కు చట్టం ▪ 2009ను పూర్తిగా అమలు చేస్తే సామాన్యుడి బిడ్డ కూడా కార్పొరేట్ పాఠశాలలో ఉచితంగా చదువుకునే అవకాశం లభిస్తుందని, ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై నియంత్రణ ఏర్పడుతుందని, విద్యా వ్యవస్థలో జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు. తెలంగాణ సమాజం ఇకనైనా మేల్కొని, పిల్లల విద్య కోసం అప్పులపాలు కావడం ఆపాలని ఆయన పిలుపునిచ్చారు. “చదువు అమ్ముకునే వస్తువు కాదు ▪ ఇది ప్రతి బిడ్డ హక్కు” అని స్పష్టం చేశారు. తెలంగాణలో వెంటనే విద్య హక్కు చట్టం అమలు చేయాలని, ప్రైవేట్ విద్యా దోపిడిని అరికట్టాలని, పేదవారి పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున రేపు ఉదయ 9 గంటలకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మన హక్కులను సాధించాలంటే మరో ఉద్యమం తప్పదని, అందరం కలసి పోరాడాలని రవి పటేల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, మడే సంతోష్, వైద్య లక్ష్మణ్, రామ్ చరణ్, రేణుకుంట్ల సునీల్, లక్ష్మణ్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన ప్రక్రియ గురించి సంబంధిత అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హేమావతి



సిద్దిపేట జిల్లా ప్రతిని25 ఏప్రిల్( విజన్ ఆంధ్ర)శనివారం సమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో సెన్సస్ -2027 ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన(సెల్ఫ్ ఎమ్యునరేషన్) ప్రక్రియ గూర్చి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్ 2027లో భాగంగా,జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026వరకునిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెల్ఫ్ ఎమ్యునరేషన్ ప్రక్రియప్రచారంచెయ్యడానికి ఏప్రిల్ -26 రోజున జిల్లాలోని స్థానిక ఎమ్మెల్యే, ఏంపి, జడ్జి, ఏంఎల్ సి లకు ముందస్తు సమాచారం అందించి వారి స్వగృహం లో నిర్దేశిత వెబ్‌సైట్ లో సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ప్రక్రియ ఎమ్యునరేటర్లుచేయిం చాలనిఅధికారులనుఆదేశించారు. ఇప్పటికే రెండు బ్యాచ్ వారిగా ఎమ్యునరేటర్లకు శిక్షణ అందించామని తెలిపారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా గ్రామాల్లో సర్పంచ్, గ్రామాల్లో పలువురు ప్రముఖులు, మహిళ సమాఖ్య అధ్యక్షులు, సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ ప్రక్రియ చేసుకునేల చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఏంపిడిఓలనుఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు లచే సెల్ఫ్ ఎమ్యునరేషన్చేయించాలని కమిషనర్లకుఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి స్వంత గృహాల వద్ద సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ డిజిటల్ విధానం ద్వారా పౌరులు ఎటువంటి ఆటంకం లేకుండా, ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి వివరాలను నమోదు చేసుకోవచ్చని, తద్వారా గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మరియు వేగంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సెల్ఫ్ ఎమ్యునరేషన్ ఈ డిజిటల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెన్సస్ 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో వేగం పెంచాలని ఆదేశించారు. రోజు వారిగా ఇచ్చిన టార్గెట్ ఆధారంగా ఈ నెల 30 వరకు ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ తప్పనిసరిగా పూర్తి పూర్తి చెయ్యాలని తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జెడ్పీసిఈఓ రమేష్, డిపిఓ రవీందర్, సెక్టోరల్అధికారిరామస్వామి,సూపరిండేంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్-450 జీఎస్ ను విడుదల చేసిన బీఎండబ్ల్యూ

హైదరాబాద్, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : భారత మార్కెట్ లో కొత్త తరం అడ్వెంచర్ రైడర్ల కోసం బీఎండబ్ల్యూ ఎఫ్-450 జీఎస్ టూ వీలర్ ను విడుదల చేసినట్లు బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్, సీఈఓ హర్దీప్ సింగ్ బ్రార్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని విభిన్న రహదారులు, రైడింగ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రీమియం మోడల్ ఐకానిక్ జీఎస్ డిజైన్ రూపొందించినట్లు చెప్పారు. ఇది అద్భుతమైన పనితీరు, అధునాతన రైడర్ టెక్నాలజీలను మిళితం చేసి, నగర వీధులు, హైవేలు, బహిరంగ మార్గాలలో ప్రయాణించేటప్పుడు ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందన్నారు. ఇందులో 6.5 అంగుళాల టీ.ఎఫ్.టీ డిస్ ప్లే, మల్టీ కంట్రోలర్, హీటెడ్ గ్రిప్స్, అడ్జస్టబుల్ హ్యాండ్ లివర్స్, ఏబీఎస్ ప్రొ, డైనమిక్ ట్రాక్షన్ కంట్రోల్, డైనమిక్ బ్రేక్ కంట్రోల్, ఇంజిన్ డ్రాగ్ టార్క్ కంట్రోల్, రైడింగ్ మోడ్స్ ఉన్నాయని తెలిపారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కుకునూరు పల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఈరోజు రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది గత ప్రభుత్వాలు ఇప్పటివరకు ఆర్యవైశ్యుల్ని గుర్తించ పోగా ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఆర్యవైశ్యులను గుర్తించి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇవ్వడం జరిగింది అదేవిధంగా గత నెలలో ఆర్యవైశ్య కుల దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సామూహిక పారాయణము ఎల్బీ స్టేడియంలో జరిగినప్పుడు రేవంత్ రెడ్డి గారిని మా ఆర్యవైశ్య కుల దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలని కోరగా వారు నెల రోజుల్లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించినట్టు వారు తెలపడం జరిగినది ఇట్టి విషయంపై కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలు అభిషేకం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్ వాసవి క్లబ్ కపుల్స్ కుకునూరు పల్లి అధ్యక్షులు ఉప్పల పాండురంగం ఆర్యవైశ్య సంఘం కుకునూరుపల్లి అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొద్దుటూరు శ్రీనివాస్ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పిఎన్ఆర్ అధినేత పోల్కంపల్లి నరేందర్ ఎక్స్ ఎం పి టి సి ఇండ్ల కనకయ్య కోపరేటివ్ డైరెక్టర్ నరసింహ చారి మాజీ ఎంపిటిసి రవీందర్ మరియు ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు ఇతర గ్రామాల సర్పంచులు మరియు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని ఎనుముల రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేయడం జరిగినది ఈస్ ఇట్టి విషయంపై జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు కూడా మమ్మల్ని గుర్తించలేదు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి మాకు ఒక హోదా కల్పించి కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వడం జరిగినది మరియు అదేవిధంగా మా కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం మా ఆర్యవైశ్యసభ్యులకి ఎంతో ఆనందకరము భావించి వారిని పాలతో అభిషేకించడం జరిగినది ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేస్తూ ముందుకు వెళ్లాలని వారిని కోరడం జరిగినది అదేవిధంగా రేపు అనగా 26వ తేదీన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినోత్సవము కుకునూరుపల్లి మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఉన్నాము అమ్మవారి కృపా కటాక్షులతో మన ప్రియతమ ముఖ్యమంత్రి గారిని అమ్మవారు ఎల్లవేళలా కాపాడాలని అమ్మవారిని ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాము

## కొత్తగూడెంలో వేసవి క్రీడ శిక్షణ శిబిరాలకు శ్రీకారం ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 26(విజన్ ఆంధ్ర)99 రోజుల ప్రజా పాలన సంక్షేమ వారోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న వార్షిక సమ్మర్ క్రీడ శిక్షణ శిబిరాలు2026 కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. కొత్తగూడెంలోని సి ఇ ఆర్ క్లబ్ వద్ద జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మార్గదర్శకాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో నిర్వహిస్తున్న ఈ శిబిరాలు ఏప్రిల్ 25 నుంచి జూన్ 7, 2026 వరకు కొనసాగనున్నాయి. ముఖ్యంగా 14 సంవత్సరాల లోపు విద్యార్థుల్లో క్రీడా చైతన్యం పెంపొందించడం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం ఈ శిబిరాల ప్రధాన లక్ష్యం. జిల్లా వ్యాప్తంగా మొత్తం 33 కేంద్రాల్లో శిక్షణ తరగతులు నిర్వహించబడుతుండగా, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 23 క్యాంపులు ఏర్పాటు చేసి సుమారు 1,015 మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారు. మొత్తం జిల్లాలో సుమారు 1,275 మంది విద్యార్థులు ఈ శిబిరాల ద్వారా వివిధ క్రీడల్లో శిక్షణ పొందనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, వేసవి సెలవులను ఇలాంటి శిబిరాల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, క్రమశిక్షణ పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లా యువజన మరియు క్రీడల అధికారి యం. పరంధామరెడ్డి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సి ఎస్ ఆర్ నిధులుగా రూ. 20 లక్షలతో అథ్లెటిక్స్, టైక్వాండో, రైఫిల్ షూటింగ్, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడలకు అవసరమైన సామాగ్రిని సమకూర్చినట్లు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా కోచ్‌లకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారులు, కోచ్‌లు, అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ కలరింగ్ కాంపిటేషన్ హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో ప్రతిభ కనబరిచిన డి.వి.ఏ ఉన్నత పాఠశాల విద్యార్థులు



భూపాలపల్లి జిల్లా : భూపాలపల్లి 25ఏప్రిల్ (విజన్ ఆంధ్ర ఐపురం మండలం చెల్పూర్ గ్రామంలోని కే టి పి కి సంబంధించిన డి.ఏ.వి. హైస్కూల్ విద్యార్థులుసాయిరాం హ్యాండ్ స్కిల్స్, ఆర్ట్ అండ్ వ్యాండ్ రైటింగ్ సోసైటీ అధ్వర్యంలో నిర్వహించబడిన స్టేట్ లెవెల్ కలరింగ్ కాంపిటీషన్, హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో డి.ఏ.వి. ఉన్నత పాఠశాల కేటిపిపి చెల్పూర్ విద్యార్థులు తమ అద్భుత ప్రతిభను ప్రదర్శించి విశేష విజయాలు సాధించారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ.కె.శివప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను మార్గదర్శకత్వం అందించిన ఆర్ట్ టీచర్ శ్రీ యు. పవన్ కుమార్ ని అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విజేతల పేర్లు :- చీ. శ్రీవర్ష, సామిధ్య, కె జస్వీక, కె. రిషిత,ఎస్.ప్రణవి, . సాయికర్తన, పి. దేవిశ్రీ, అభిరాజ్, దీ. శౌర్య, హెడ్మాస్టర్ జు. హన్షితరావ్, మనస్విని రాయ్‌వీ. అర్జిత్, కె, స్మితశ్రీ,=. లాస్యప్రియ. సంజన, ఎష్ట. రియాన్సి, 8. అన్విత, చిన్మయి, వీ. ఆశ్రిత.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



జనగామ,ఏప్రిల్25(విజన్ ఆంధ్ర): వేంకలగట్ట గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మురికి కాలువలు, నీటి గుంటల్లో మందు స్ప్రే చేసి దోమల నివారణ చర్యలు చేపట్టారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచి, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన జీవితం అనే నినాదంతో మలేరియా నిర్మూలనకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లందుల రవి, ఉపసర్పంచ్ పండుగ హరీష్, కార్యదర్శి చంద్రశేఖర్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# మా ఆస్తి మేము అమ్ముకున్నాం

**కబ్జా అని పుకార్లు నమ్మొద్దు..**
**.. కత్తులతో రాళ్లతో దాడి చేసి తలలు పగలగొట్టారు..**
**వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తిలో మాకు పాలు ఉండదా..**
**మాకు నమ్మకమైన బాలాజీ రియల్ ఎస్టేట్ వాళ్లకు విక్రయించాం..**
**ఆస్తి తగాదా విషయంలో మంత్రి పేరు రావడం దురదృష్టకరం...**



సిద్దిపేట జిల్లా ప్రతిని ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర)సిద్దిపేట అర్బన్ మండలం రంగాధాంపల్లి సమీపంలో మరియు మైత్రివనం సమీపంలో గల భూ తగాధ విషయం లో రాజకీయ ప్రమేయం ఉందంటూ ఒక మంత్రి పేరు రావడం దురదృష్టకరమని భూ తగాధలో ఉన్న బాధితులు తెలిపారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూరంగాధాంపల్లి మరియు మైత్రివనం సమీపంలో గల సర్వేనెంబర్ 974,975,978,988,1005,1006 సర్వే నెంబర్లకు సంబంధించి గత కొంతకాలంగా వస్తున్న రాజకీయ ఆరోపణలు కేవలం తప్పుదారి పట్టించడానికి మాత్రమేనని ఇందులో ఎవరి ప్రమేయం లేదని తమ ఆస్తిని తామే ఇష్టపూర్వకంగాఅమ్ముకున్నామనతెలిపారు. రాగం మల్లయ్యకు ఐదుగురు కుమారులు ఉంటే ఒకరు సిద్దిపేట పరిధిలో నివాసం ఉంటున్నారని నలుగురు వరంగల్ పరిధిలో నివాసం ఉంటున్నారని తెలిపారు. 1992 వ సంవత్సరంలో భూ అసలు యజమాని రాగం మల్లయ్య చనిపోయే నాటికి సుమారు 28 ఎకరాల భూమి ఉంది అని అది తమ కుమారులైన ఐదుగురికి సరి సమానంగా పంచి ఆ కాలంలోనే అందరికీ పట్టా పాస్ బుక్కులు ఇచ్చారని తెలిపారు. సిద్దిపేట పరిధిలో నివాసం ఉంటున్న రెండవ కుమారుడు రాగం ఎల్లయ్య తమకు వచ్చిన ఐదు ఎకరాలతో పాటు మిగిలిన నలుగురి కుమారుల ఆస్తిని కూడా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అమ్ముకున్నాడని వారు ఆరోపించారు. అంతేకాకుండా అనేకసార్లు మిగిలిన నలుగురి కుమారులకు ఇక్కడ స్థలం లేదనిగొడవలకుదిగినప్పుడు నలుగురి వద్ద ఉన్న పాస్ బుక్ మరియు డాక్యుమెంట్స్ ను సుమారు 1998 నుండి ఇప్పటివరకు అనేకసార్లు అధికారులకు సమర్పించి క్లియరెన్స్ ఆర్డర్స్ తీసుకున్నట్లు వారు తెలిపారు. అయినప్పటికీ దౌర్జన్యం చేస్తూ గొడవలకు దిగుతూ సర్వేకు వచ్చిన అధికారులపై దాడులు చేస్తూ రాగం ఎల్లయ్య కుటుంబ సభ్యులు వారి కుమారులు నానా హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు. వరంగల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారిలో ముగ్గురు కుమారులు 2007వ సంవత్సరంలో తమ అవసర నిమిత్తం తమ పాలుకువచ్చినభూమిలోనుండి ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున ఆరు ఎకరాలు అమ్ముకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న నలుగురు కుమారుల ఆస్తిని సుమారు 15 ఎకరాలు తమకు నమ్మకం ఉన్న బాలాజీ రియల్ ఎస్టేట్ పేరిట ఉన్న సంస్థకు అమ్ముకున్నామని తెలిపారు. ఏ అధికారి ఏ రాజకీయ పార్టీ నాయకుడు ఉన్నాడని తమకు సంబంధం లేదని ఒక రియల్ ఎస్టేట్ సంస్థ అన్న నమ్మకంతోనే ఆస్తిని విక్రయించామని పదేపదే రాజకీయ నాయకుల పేర్లు ప్రస్తావించడందురదృష్టకరమని ఇది సమంజసం కాదని తెలిపారు. తమ ఆస్తిని ఎవరు కబ్జా చేయలేదని తాత ముత్తాతల నుండి వచ్చినఆస్తినివారసత్వంలో భాగంగానే ప్రభుత్వం ఇచ్చిన క్లియరెన్స్ ఆర్డినెన్స్ కాపీల ఆధారంగానే తమ ఆస్తిని విక్రయించుకున్నామని తెలిపారు. సిద్దిపేటలో నివాసముంటున్న రెండవ కుమారుడు రాగం ఎల్లయ్య కుటుంబ సభ్యులకు ప్రస్తుతం సిద్దిపేట పరిధిలో ఉన్న 15 ఎకరాలతో ఎటువంటి సంబంధం లేదని ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. తాము కబ్జాలో లేమని అనే మాట అవాస్తమని కబ్జాలోనే ఉన్నామని సర్వేయర్ తో బౌండరీకూడాచేయించుకున్నామని అన్ని పూర్తయిన తర్వాతనే స్థలాన్ని విక్రయించామని తెలిపారు. వరంగల్ మరియు సిద్దిపేట పరిధిలో రాగం మల్లయ్య అయిదుగురి కుమారులకు సమాన ఆస్తులు ఉన్నాయని అందులో భాగంగానే మిగిలిన నలుగురు కుమారులు సిద్దిపేటలో తమకు వచ్చిన స్థలాన్నివిక్రయించుకున్నామని ఎవరి ఆస్తిని అక్రమంగా తీసుకోలేదని తెలిపారు. సమావేశంలో బాధితులు రాగంవెంకటేష్యాదవ్ ,రాగంఆంజనేయులు యాదవ్,లెదండి సులోచన యాదవ్,ముద్దం లలిత యాదవ్,మదిగాని అనురాధయాదవ్,పెద్దపులి రేవతి యాదవ్,తెల్జీరు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటెన్సివ్ రివిజన్ జనగనన స్వీయ నమోదు వేగవంతం చేయాలి : కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 25 భూపాలపల్లి జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, జనగణన స్వీయ నమోదు, వరి కోతలపై హార్వెస్టర్లకు అవగాహన కార్యక్రమం తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సోమవారం నుండి 5 రోజుల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, ఇందుకు తక్షణం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 69.66% ఓటర్లు మ్యాపింగ్ జరిగిందని, గత రెండు నెలలుగా పురోగతి రాలేదని స్పష్టం చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ కోసం ఎన్నికల సంఘం పోర్టల్ నుండి డేటాను డౌన్‌లోడ్ చేసి, మ్యాప్ కాని ఓటర్ల జాబితాను సంబంధిత బీఎల్ఓలకు అందజేసి మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం శనివారం మండల స్థాయిలో బి ఎల్ ఓలతో సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజంట్లు నియమించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. ఈ నెల 26వ తేదీ నుండి స్వీయ జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్నందున, జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. అదే విధంగా మండల స్థాయిలో కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర శాఖల సిబ్బంది స్వీయ జనగణనలో పాల్గొనేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ నెల 26 నుండి వచ్చే నెల 10 వరకు స్వీయ జనగణన జరుగుతుందని, 11వ తేదీ నుండి ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేటర్లు జనగణన నిర్వహించనున్నట్లు తెలిపారు. 26న స్వీయ గణన నమోదులో ప్రముఖులను నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో యాసంగి వరి కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ధాన్యంలో తాలు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. హార్వెస్టర్లతో పాటు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్తంగా హార్వెస్టరులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్పీఎం 18 నుండి 20 మధ్య ఉండేలా, బ్లోయర్ సరిగా పనిచేసేలా చూసుకోవాలని, అలాగే యంత్రం బి2 నుండి ఏ1 గేజ్ ఉండేలా అవగహన కల్పించాలని, దీంతో తాలు రాకుండా ఉంటుందని తద్వారా కొనుగోలు సులభతరం అవుతుందని వివరించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, సీపీఓ జవహర్, వ్యవసాయ అధికారి బాబూరావు, అన్ని మండలాల తహసీల్దార్ల తదితరులు పాల్గొన్నారు.

## జనాభా స్వీయ గణన చేసుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులందరూ జనాభా స్వీయ గణనను చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి తెలిపారు. శనివారం జనాభా స్వీయ గణనపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి మండల స్థాయి అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభా స్వీయ గణన ప్రక్రియను ఈనెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుందన్నారు. తప్పనిసరిగా అధికారులు, విద్యావంతులు స్వీయ నమోదు చేసుకుని సరి అయిన సమాచారాన్ని ఇచ్చి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. నమోదు చేసుకున్న తర్వాత తమ ఫోన్ నెంబర్ కు వచ్చిన ఎస్ఇఐడి ని భద్రపరచుకొని ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్ కు తెలియజేయాలని, మీరు ఇచ్చిన సమాచారాన్ని ఎక్కడ కూడా బహిర్గతపరచడానికి వీలు ఉండదని, అత్యంత గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. జూమ్ మీటింగ్ లో సిపిఓ వెంకటేశ్వర్లు, డీఈఓ రేణుకా దేవి, డిపిఓ జయసుధ, మెప్మా పిడి రవికుమార్ , మాస్టర్ ట్రైనర్ వీరకాంతం వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల

**ఘనంగా నూక కిరణ్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు**



విజన్ ఆంధ్ర (25) హైదరాబాద్‌రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ అధికార ప్రతినిధి నూక కిరణ్ యాదవ్ జన్మదిన వేడుకలు హైదరాబాదులో అట్టాసంగా జరిగాయి, ఈసందర్భంగా బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు నల్గొండ జిల్లాకు చెందిన నాయకత్వం వారి ఆత్మీయులు పాల్గొని, కిరణ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో శక్తి వంచన లేకుండా ప్రజా సేవలో నిమగ్నమవుతు ఉన్నత శిఖరాలు అధిరో హించాలని కోరారు, ఈ సందర్భంగా నూక కిరణ్ యాదవ్ మాట్లాడుతూ ఎంపీ చామలకు మరియు తనను ఆశీర్వదిస్తూ శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

# భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం

భూపాలపల్లి జిల్లా: భూపాలపల్లి 25 ఏప్రిల్ ( విజన్ ఆంధ్ర ) భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కార్పొరేటర్ చాడ స్వాతి , రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ స్వాతి,వన్నాల వెంకటరమణ చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, మహిళా సాధికారత, దేశంలో జరుగుతున్న తాజా పరిణామాలు మరియు కాంగ్రెస్ పార్టీ వైఖరిపై విస్తృతంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. మహిళా వ్యతిరేక కాంగ్రెస్ నైజం మరోసారి బహిర్గతమైంది. దేశ రాజకీయాల్లో మహిళల సాధికారతకు అత్యంత కీలకమైన సమయంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి తన ద్వంద్వ వైఖరిని బయటపెట్టిందని భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. లోక్‌సభలో కాంగ్రెస్ అడ్డుకున్నది కేవలం ఒక చట్ట సవరణ బిల్లును మాత్రమే కాదు కోట్లాది మహిళల ఆశలు, వారి భవిష్యత్తును, రాజకీయాల్లో వారికి దక్కాల్సిన హక్కులను అడ్డుకోవడమేనని మండిపడ్డారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళలకు రాజకీయంగా సముచిత ప్రతినిధిత్వం కల్పించేందుకు, చట్టసభల్లో వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించాలనే సంకల్పంతో 'మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు–2026'ను ప్రవేశపెట్టిందని తెలిపారు. 2029 నాటికే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలనే దృఢ సంకల్పంతో తీసుకువచ్చిన ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం మహిళలపై చేసిన అన్యాయంగా అభివర్ణించారు. మహిళా సాధికారత గురించి వేదికలపై పెద్ద పెద్ద



మాటలు చెప్పే కాంగ్రెస్ కూటమి నాయకుల అసలు వైఖరి నేడు పార్లమెంటు సాక్షిగా బయటపడిందని విమర్శించారు. మహిళా శక్తి వందన అధినియం బిల్లుపై వారి వైఖరి చూస్తుంటే, ఇది ప్రజాస్వామ్యాన్ని గౌరవించే కూటమి కాదని, మహిళా వ్యతిరేక కూటమి అని స్పష్టమవుతోందని అన్నారు. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించే చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య ద్రోహమని పేర్కొన్నారు. విపక్షాల మొండి వైఖరి కారణంగా దేశ మహిళలు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకుంది బిల్లును కాదు ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ప్రశ్నకు పార్లమెంటులో స్పష్టమైన సమాధానాలు ఇచ్చినప్పటికీ, కేవలం రాజకీయ లాభాల కోసం, క్రెడిట్ రాకూడదనే అహంకారంతో ఈ బిల్లును అడ్డుకోవడం కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని మరోసారి బయటపెట్టిందని పేర్కొన్నారు.గత చరిత్రను పరిశీలిస్తే కూడా కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ విషయంలో నిర్లక్ష్య వైఖరినే ప్రదర్శించిందని విమర్శించారు. దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నప్పటికీ, మహిళా బిల్లును అమలు చేయకుండా కేవలం ఎన్నికల హామీలకే పరిమితం చేయడం, చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించడం స్పష్టమైందన్నారు. మోదీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం తీసుకుంటున్న ప్రతి సాహసోపేత నిర్ణయానికి అడ్డుతగలడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ నీతికి నిదర్శనమని తెలిపారు. మహిళల అభివృద్ధి కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. మహిళల హక్కులను అడ్డుకునే విషయంలో కాంగ్రెస్ వారి మిత్రపక్షాలు ఏకమయ్యాయని, రాబోయే రోజుల్లో దేశంలోని ప్రతి మహిళ వారికి తగిన సమాధానం ఇస్తుందని హెచ్చరించారు. మహిళా సాధికారతే దేశ అభివృద్ధికి పునాది అని స్పష్టం చేస్తూ, మహిళల గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉ ంటుందని నాయకులు పేర్కొన్నారు. మహిళల గౌరవం కోసంఉ వారి హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లు దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, రాష్ట్ర నాయకులు బట్టు రవి అర్జున్ అధ్యక్షులు గీస సంపత్, ఆరో వార్డ్ కౌన్సిలర్ ఎడుకల రేణుక మీడియా ఇంచార్జ్ మునీందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్ మహిళా మోర్చా నాయకురాలు బూర పద్మ నాయకులు పొన్నాల కొమరన్న శ్రీనివాస్ తాటి కంటి రవికుమార్ సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

# హెలెన్ కెల్లర్స్ లో దిగ్విజయంగా...

**ఆర్ సి ఐ, సిఆర్ఈ ప్రోగ్రాం**



మల్కాజిగిరి, ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర):హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ఆర్ సి ఐ, సిఆర్ ఈ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి వివిధ ప్రాంతాల నుంచి పునరావాస వృత్తి నిపుణులు హాజరైనారు. ఈ వృత్తిలో ఉన్న వారికి రియాబిలిటేషన్ ప్రొఫెషనల్ ఈ పాయింట్ ఆధారంగా ఈ వృత్తిలో నైపుణ్యాన్ని సంపాదించు కొని, మళ్ళీ తిరిగి వారు విధుల్లో చాలా యాక్టివ్ గా పని చేయడం జరుగుతుంది. ఈ ప్రోగ్రాం కి ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దాసరి సునీత హాజరైనారు. అదే విధంగా గెస్ట్ ఆఫ్ హనర్ గా హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థ చైర్మన్ ఉమ్మర్ ఖాన్, సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్ముగం హాజరైనారు. ఈసిఆర్ఈ ప్రోగ్రాం కి కోఆర్డినేటర్ గా శైలజ, వక్తగా డాక్టర్ శశిధర్ రెడ్డి వ్యవహరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సునీత మాట్లాడుతూ... స్పెషల్ ఎడ్యుకేషన్ ఆవశ్యకత, చిల్డ్రన్ యందు స్పెషల్ శ్రద్ధ, వారికి కావల్సిన ఏర్పాట్లు, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ యొక్క ప్రాముఖ్యత ఎంతో చక్కగా తన కీనోటు ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. అదే విధంగా పటాన్ ఉమ్మర్ ఖాన్ చైర్మన్ మాట్లాడుతూ... ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో దాంట్లో జరుగుతున్న లోటు పాట్లు, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఆయన వివరించారు. అలాగే ఇందులో పాల్గొన్న ఎంతో మంది ప్రఖ్యాత రిసోర్స్ పర్సన్స్ ఈ ఫీల్డ్ లో ఎంతో కాలంగా పనిచేసే ఎంతో అనుభవజ్ఞులు ఉ ండి వారు చక్కని వివరణాత్మకమైన సమాచారాన్ని రిహాబిలిటేషన్ ప్రొఫెషనల్ కి ఈ రెండు రోజులపాటు తెలియజేశారని చెప్పారు. ఈ కార్యక్రమం రెండు రోజులుగా ఎంతో దిగ్విజ యంగా కొనసాగిందని, అందరు ప్రొఫెషనల్స్ ఎంతో చురుగ్గా పాల్గొని ప్రతి సెషన్ ఒక శ్రద్ధతో వారి నాలెడ్జ్ ని అప్డేట్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చివరిగా అందరూ రిహాబిలిటేషన్ ప్రొఫెషనల్స్ వారి వారి వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలియజేసి ఒక గ్రూప్ ఫోటో తీసుకున్నారు.

# కాజీపేట్ సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రం అందించిన రహమతుల్లా మహమ్మద్

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర)సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట్ సమస్యలపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే . నాయిని రాజేందర్ రెడ్డి కి వినతిపత్రాలు అందించిన కాంగ్రెస్ పార్టీ కాజీపేట్ యువ నాయకుడు రహమతుల్లా మహ్మద్. కాజిపేట్ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెంటిల్ స్కూల్, పబ్లిక్ పార్క్, శాఖా గ్రంథాలయం, 100 పడకల ఆసుపత్రి, ఏసీపీ కార్యాలయం, కాజిపేట్ సోమిడి చెరువు అభివృద్ధి, ఫుట్‌పాత్‌ల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, కమ్యూనిటీ హాల్, ప్లేగ్రౌండ్ వంటి ప్రధాన ప్రజా సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా రహమతుల్లా మహమ్మద్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాజీపేట్ అభివృద్ధి వెనుకబాటుకు గురైందని తెలియచేస్తూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే . నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లు, డ్రైనేజీలు, కాజీపేట్ బస్ స్టాండ్ అభివృద్ధి, కాజీపేట్ చౌరస్తా సెంటర్ లైటింగ్ వంటి పలు పనులు గత 2 సంవత్సరాల్లో చేపట్టి అభివృద్ధిని చూపించారని కొనియాడారు. ఇంకా కొన్ని ప్రధాన ప్రజా సమస్యలు మిగిలి ఉన్నందున వాటిపై కూడా దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా రహమతుల్లా మహ్మద్ సమర్పించిన వినతిపత్రాలపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే . నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పలు హామీలు ఇచ్చారు: కాజిపేట్ సోమిడి గ్రామ చెరువు అభివృద్ధి, సుందరీకరణ మరియు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టాలని కోరారు – ఎమ్మెల్యే నాయిని స్పందిస్తూ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం త్వరలో చేపడతామని



తెలిపారు. కాజీపేట్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థాపించాలని కోరారు – ఎమ్మెల్యే నాయిని స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాల స్థాపనకు హామీ ఇచ్చారు. కాజిపేట్ లో పబ్లిక్ పార్క్ ఏర్పాటు చేయాలనీ కోరారు – ఎమ్మెల్యే నాయిని స్పందిస్తూ ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలకు ఉపయోగకరంగా ఉంటుందని పబ్లిక్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాజిపేట్ లోని గ్రామా గ్రంథాలయాన్ని శాఖ గ్రంథాలయంగా అప్గ్రేడ్ చేసి శాశ్వత భవనం నిర్మించాలని కోరారు – ఎమ్మెల్యే నాయిని స్పందిస్తూ జీడబ్ల్యూఎంసీ ద్వారా లైబ్రరీ సెస్ వసూలు చేస్తున్నప్పటికీ సరైన గ్రంథాలయం లేకపోవడాన్ని గుర్తించి, భూమి గుర్తించి త్వరలో భూమిపూజ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. 5. కాజిపేట్ లో 100 పడకల ఏరియా హాస్పిటల్ ఏర్పాటు చేయాలనీ కోరారు – ఎమ్మెల్యే నాయిని స్పందిస్తూ త్వరలో ఆరోగ్య శాఖా మంత్రి సమక్షంలో సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. కాజీపేట్ హెడ్‌క్వార్టర్స్‌లో కాజిపేట్ ఏసీపీ కార్యాలయం కోసం స్థలం కేటాయించి శాశ్వత భవనం నిర్మించాలని కోరారు – ఎమ్మెల్యే నాయిని స్పందిస్తూ తక్షణమే స్థలం కేటాయించి నిర్మాణం చేపడతామని తెలిపారు. కాజిపేట్ పట్టణం లో అన్ని ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల మరియు పాదచారుల రక్షణ కలిగించాలని కోరారు – ఎమ్మెల్యే నాయిని స్పందిస్తూ సంబంధిత శాఖలతో చర్చించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. కాజిపేట్ జంక్షన్ నుండి సోమిడి రోడ్ వరకు ట్రాఫిక్ సమస్యలు, అక్రమ ఆక్రమణలు, పబ్లిక్ డ్రింకింగ్ నియంత్రణ చెర్యలు తీసుకోవాలని కోరారు – ఎమ్మెల్యే నాయిని స్పందిస్తూ అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాజిపేట్ యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. కమ్యూనిటీ హాల్ / వెల్ఫేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి చేశారు. ప్రభుత్వ ప్లేగ్రౌండ్, వాకింగ్ ట్రాక్ మరియు ఇండోర్ స్టేడియం నిర్మాణం కోరారు. ఈ సందర్భంగా రహమతుల్లా మహ్మద్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ. నాయిని రాజేందర్ రెడ్డి గారిపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ, కాజీపేట్ సమగ్ర అభివృద్ధి కోసం పై సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్వీయ గణన సదుపాయం వినియోగించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**2027 జన గణనలో భాగంగా ఇండ్ల జాబితా తయారీకి పకడ్బందీ చర్యలు**

**ఆన్‌లైన్ స్వీయ గణనకు ప్రత్యేక వెబ్‌సైట్ వినియోగించాలని సూచన**

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : జనగణన "2027లో భాగంగా స్వీయ గణన సదుపాయం వినియోగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జన గణన 2027 మొదటి దశ ప్రక్రియ అయిన ఇండ్ల జాబితా తయారీ కార్యక్రమం 2026 మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గణనలో భాగంగా మొట్టమొదటిసారిగా స్వీయ గణన సదుపాయాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని, ఈ సదుపాయం 2026 ఏప్రిల్ 26 నుండి వే 10 వరకు 15 రోజుల పాటు https:// ఒవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రజలు తమ మొబైల్ నెంబర్‌తో పోర్టల్‌లో లాగిన్ అయి, తమ గృహాన్ని జియో–ట్యాగ్ చేసి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత "ు" అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల ూవశ్రీట–జుఅబఎవతీఖఅశీఅ ID (SE ID) జనరేట్ అవుతుందని తెలిపారు. ఈ ూజు ×ఱను ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్‌కు అందజేస్తే గణన ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు అందరూ ఈ స్వీయ గణన సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆ ప్రకటనలో కోరారు.

# "సమాజ భాగస్వామ్యం తోనే మలేరియా నియంత్రణ

## కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారద దేవి

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) ప్రపంచ మలేరియాదినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బిసాంబశివరావు ఆధ్వర్యంలో ఎంజీఎం నర్సింగ్ స్కూల్ నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి తరువాత ఎంజీఎం అకాడమిక్ హాల్ నందు నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి హాజరై మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ సాధ్యమవుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం నినాదం "మలేరియాను అంతం చేసే దిశగా కృషి ఇప్పుడు మనం చేయగలం ,ఇప్పుడు మనం తప్పక చేయాలి. స్ఫూర్తితో 2030 సంవత్సరం నాటికి మలేరియా రహిత సమాజం దిశగా అందరం కృషి చేయాలని కోరారు. ప్రత్యేకించి ఆరోగ్య కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది కీటక జనిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కీటక జనిత వ్యాధుల పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వెల్ ఆపరేషన్లు నిర్వహించాలని అదేవిధంగా ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించినఅవగాహన ప్రదర్శనశాలను ఆసక్తిగా తిలకించి పలు సూచనలు చేశారు. మలేరియా వ్యాధి నివారణ అవగాహన కోసం తయారు చేసిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో మలేరియా నివారణ కు





చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. ఈ సంవత్సరం జిల్లాలో ఇప్పటివరకు ఒకే కేసు మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదయిందని, జిల్లాలోని వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో మలేరియా వాహక నిర్ధారణ పరీక్షల శిబిరాలను నిర్వహించడం జరిగిందని, తద్వారా మలేరియా వ్యాధి ముప్పును ముందుగానే గ్రహించి అరికట్టామని తెలిపారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూమలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంజీఎం వైద్యశాలలో అందిస్తున్న సేవల గురించి వివరించారు. జిల్లా మలేరియా అధికారిని కే రజిని మాట్లాడుతూ మలేరియా వ్యాధి లక్షణాలు, కీటక జణిత వ్యాధులు రాకుండా తీసుకోవలసిన నివారణ చర్యల గురించి వివరించుచు ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం&హెచ్ఓ లు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, మలేరియా కార్యాలయ సిబ్బంది సదానందం, విజయేంద్ర కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, మున్సిపల్ సూపర్వైజర్ మధుకర్, నాగిరెడ్డి, అంజద్ అలీ, నాగరాజు, రాధాకృష్ణ , సత్యనారాయణ, రత్నాకర్, కుమార స్వామి, చక్రపాణి, నర్సింగ్ స్కూల్ విద్యార్థులు, సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్వాడీ యువ మంచ్ ఆధ్వర్యంలో

## 31 రోజుల పాటు 31 కేంద్రాల్లో మజ్జిగ పంపిణీ

బెల్లంపల్లి, ఏప్రిల్ 25 విజన్ ఆంధ్ర తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు అఖిల భారత మార్వాడీ యువ మంచ్ బెల్లంపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం 31 రోజుల పాటు పట్టణంలోని 31 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ కాంటా చౌరస్తాలోని హనుమాన్ ఆగ్రోస్ దుకాణం ముందు కార్యక్రమాన్ని ప్రారంభించి సుమారు 1,150 గ్లాసుల మజ్జిగను పంపిణీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు చల్లదనం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా యువ మంచ్ అధ్యక్షుడు కృష్ణకాంత్ సోని మాట్లాడుతూ, కార్యక్రమానికి మద్దతు తెలిపిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బాలు మారు, కమల్ లహోటి, అరవింద్ అగర్వాల్, రాజేందర్ లహోటి, అజయ్ లహోటి, దినేష్ సారడా తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధి మరియు నీటి సంరక్షణపై సైబరాబాద్ మున్సిపల్ అధికారుల సమీక్షా సమావేశం



శేరిలింగంపల్లి.ఏప్రిల్ 25: (విజన్ ఆంధ్ర)సైబరాబాద్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరియు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈరోజు మున్సిపల్ కమీషనర్ శ్రీజన జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే ఇతర ఉన్నతాధికారులతో కలిసి వివిధ కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు:నీటి పొదుపు – ఇంకుడు గుంతల నిర్మాణం: రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వృధాను అరికట్టాలని అధికారుల కోరారు. ప్రతి ఇంట్లో మరియు కాలనీ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల భూగర్భ జల మట్టం పెరుగుతుందని, భవిష్యత్తులో నీటి ఎద్దడి ఉండదని వివరించారు. పార్కుల అభివృద్ధి: కాలనీలలోని పార్కులను సుందరీకరించడంతో పాటు, పచ్చదనాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కులలో వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆటస్థలాలు మరియు సరైన లైటింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలని కాలనీ అసోసియేషన్లకు సూచించారు. పరిశుభ్రత మరియు వ్యర్థాల నిర్వహణ: చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా, తడి–పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. కాలనీలను 'జీరో వేస్ట్' జోన్లుగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. కాలనీ అసోసియేషన్ల భాగస్వామ్యం: స్థానిక సమస్యల పరిష్కారంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు క్రియాశీలక పాత్ర పోషించాలని, అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కాలనీల అభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, సర్కిల్ స్థాయి అధికారులు మరియు వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలపై అవగాహన ఆత్మవిశ్వాసం పెంపుకు ఏఐఎస్ఎఫ్ కృషి





హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 ( విజన్ ఆంధ్ర)ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా వ్యాప్తంగా 9 కేంద్రాలలో, పలు కాలేజీలలో మోడల్ ఎంసెట్ మరియు నీట్ కాంపిటేటివ్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కాంపిటేటివ్ ఎగ్జామ్‌లో దాదాపు 950 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలలో ప్రశ్నాపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతి మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక స్థైర్యంతో పాటు సమయపాలనను అలవాటు చేసుకోవాలని సూచించారు. మోడల్ పరీక్షలు రాయడం ద్వారా పరీక్షల పట్ల భయాందోళనలు తొలగి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యసాధనకు కట్టుబడి ఉంటే విద్యార్థులు తప్పకుండా విజయాన్ని అందుకుంటారని అన్నారు. విద్యార్థులు నిజమైన పరీక్ష అనుభవాన్ని పొందేలా ప్రశ్నాపత్రాలు రూపొందించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. మోడల్ పరీక్షల ద్వారా విద్యార్థులు తమ లోపాలను గుర్తించి, మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని, ఇది వారి భవిష్యత్ విజయానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ గత అనేక సంవత్సరాలుగా విద్యార్థుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని మోడల్ పరీక్షలను నిర్వహిస్తూ వస్తోంది. పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించడం, మానసిక ధైర్యాన్ని బలపరచడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, కార్యకర్తలు ముఖ్య పాత్ర పోషించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మరింత కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత గౌడ్, జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్, జిల్లా ఉ పాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, శ్రీపతి వినయ్, వేల్పుల చరణ్, జిల్లా సహాయ కార్యదర్శులు బొజ్జ జ్యోతి, బండి లావణ్య, నీరజ, యాస్మిన్, సమీక్ష, అనూష, హర్షిత్, అఖిల్, నందు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును పర్యవేక్షించిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఏ అప్పయ్య

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) శనివారం పోచమ్మ కుంట లో క్షేత్రస్థాయి లో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ను హనుమకొండ డీయమ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య పర్యవేక్షించారు. అంగన్వాడీ,ఇతర కేంద్ర ములలో నిర్వహిస్తున్న 3 సెషన్స్ లో ఎంతమందికి ఏఏ టీకాలు ఇవ్వవలసి ఉంది,వారిలో ఎంతమందికి ఇచ్చారు,రాకపోవడానికి కారణాలు పరిశీలించారు. ఈ రోజు 25 డోసులు ఇవ్వటం జరిగింది. గర్భిణీ స్త్రీలకు,మరియు ప్రసవ అనంతర సేవలను ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయం తో అందించాలని ఆయన సూచించారు. గర్భాశయ కాన్సర్ నిరోధకత కోసం 14 సంవత్సరములు నిండి 15 వ బర్త్ డే జరుపుకోని అమ్మాయిలకు హెచ్ పి వి వాక్సిన్స్ తప్పకుండా ఇప్పి ంచాలని, సెలవులలో పిల్లలు ఇంటి దగ్గర ఉ ంటారు కాబట్టి ఇంటికి వెళ్ళి తలిదండ్రుల కు వాక్సిన్ ఆవశ్యకత తెలియచేయాలని అన్నారు. 402 మందికి హెచ్ పి ఇవ్వాల్సి ఉండగా 73 గురికి ఇవ్వడం జరిగిందని నెలలోపు మిగతా వారికి ఇవ్వాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ దీప్తి పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు లేని చోట సెషన్స్ నిర్వహణ లో ఎదురవుతున్న ఇబ్బందులను సిబ్బంది డీఎం హెచ్ ఓ గారి దృష్టికి తీసుకు వచ్చారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ప్రతి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి
## ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనం
## ప్రజాదర్బార్‌లో సమస్యలు స్వీకరించి త్వరితగతిన పరిష్కారం
## నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర):ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లకు పైగా కాలంగా ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు.గతంలో ప్రజలు అధికారుల చుట్టూ తిరిగే వారని, ప్రస్తుతం ఇందిరమ్మ పాలనలో అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమే పరిమితమని, అనంతరం ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై పారదర్శకంగా వివరాలు తెలియజేస్తూ పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను వారం, నెల, మూడు నెలల వ్యవధిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి చర్యలు తీసుకుంటా మని మంత్రి తెలిపారు.ఏప్రిల్ 27 నుంచి ప్రతి ఉమ్మడి జిల్లా పరిధి లో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి రెవెన్యూ, హౌజింగ్ శాఖల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.వేసవి కాలంలో త్రాగునీరు, విద్యుత్ సమస్యల నివారణకు చర్యలు తీసుకున్నామని, ప్రతి గ్రామంలోని సమస్యలనుపరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.న్యాయమైన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని మంత్రి భరోసా ఇచ్చారు.ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ మంత్రివర్యులు, వివిధ శాఖల అధికారులు ఒకే వేదికపై ప్రజల ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను గ్రామ వారీగా గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నా మని అన్నారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.రాయిగూడెం, అజయ్‌తండా, చెరువు మాదారం, మంగాపురం తండా, అప్పల నరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి ముఖాముఖి భేటీ అయ్యారు. ప్రజాదర్బార్ లో సమస్యలువింటూ అర్జీలు స్వీకరించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరికి తీసుకెళ్తున్నామని తెలిపారు. మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, క్లస్టర్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. క్లస్టర్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను అదే చోట పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, పెండింగ్ పెన్షన్లు, తదితర అంశాలను గుర్తించి పరిష్కరిస్తున్నామని తెలిపారు.ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ ధ్యేయమని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఇళ్లులు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం తొలి దశలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని, త్వరలో మరొక దశ ఇళ్లు మంజూరు చేయనున్నామని పేర్కొన్నారు. భూభారతి ద్వారా అనేక భూ సమస్యలు పరిష్కరించా మని, మిగిలిన సాదాబైనామా సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, మండల ప్రత్యేక అధికారి, వివిధ శాఖల ఉన్నతాధికారుకు, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోళ్ళను మరింత వేగవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

### ఎల్కతుర్తి మండలంలో మక్కల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) మక్కల కొనుగోళ్ళ ను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మక్కల (మొక్కజొన్నల ) కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మక్కల కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు తమ పంట ఉత్పత్తులను తెచ్చారని, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మక్కలను విక్రయించేందుకు అక్కడ ఉన్న రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ మక్కల కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని సూచించారు. సరిపడ గన్నీ సంచులు కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. రైతుల నుంచి మక్కలను కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా గోదాముకు తరలించాలన్నారు. టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకూడదని సూచించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంతాజీ, తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంపుడు జంతువుల కోసం పెడిగ్రీ గ్రేవీ ఉత్పత్తులు




హైదరాబాద్, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : శునకాల ఆహార రంగంలో అగ్రగామిగా ఉన్న పెడిగ్రీ బ్రాండ్ తమ గ్రేవీ ఉత్పత్తులను పెంపుడు జంతువుల యజమానులకు మరింత చేరువ చేసేందుకు మార్స్ ఇన్ కార్పొరేటెడ్ సంస్థ భారత క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్ జతకట్టినట్లు మార్స్ పెట్ న్యూట్రిషన్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అయేషా హుడా శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కుక్కలకు పెట్టే వెట్(గ్రేవీ) ఫుడ్ అనేది ప్రతిరోజూ ఇవ్వదగ్గ సంపూర్ణ ఆహారమని ఈ ప్రచారం వివరిస్తుందని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో జంతువులకు అందాల్సిన పూర్తి పోషకాలు అందడం లేదని, పెడిగ్రీ గ్రేవీ ద్వారా తాము అద్భుతమైన రుచితో పాటు సమతుల పోషకాహారాన్ని అందిస్తున్నాం అన్నారు.

## నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో సమావేశం జిల్లా కలెక్టర్ దీపత్తి వారి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పాల్గొని మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, జి ఓ నెం.252 ప్రకారము నియమ నిబంధనలు పాటించాలని అన్నారు.మీడియా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని, కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన అన్నారు. సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, కమిటీ సభ్యులుగా రవి శంకర్, రఘు, మల్లేశం, ప్రహ్లాద చారి, పాపి రెడ్డి, శ్రీనివాస్, ఎ పి ఆర్ ఓ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సొసైటీని సందర్శించిన ఓఎస్డీ శ్రీనివాసులు

భీమదేవరపల్లి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర)
భీమదేవరపల్లిమండలంలోని ముల్కనూర్ సొసైటీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రామ్కీ ఫౌండేషన్ అధ్యక్షుడు యం.వి. రామి రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సేవలను సంఘ జనరల్ మేనేజర్ ఎం. రాం రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, సుద్దాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల పిల్లలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం



భూపాలపల్లి జిల్లా: భూపాలపల్లి 25 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భూపాలపల్లి ఏరియా పరిధిలోని గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లల కోసం ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సింగరేణి భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్ తెలిపారు. 2026-27 సమ్మర్ క్యాంప్ లో భాగంగా 18 ఏళ్ల లోపు బాలబాలికలకు ఈ శిబిరం అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరం ఏప్రిల్ 28, 2026 మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు భూపాలపల్లి కృష్ణ కాలనీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంబిస్తారని తెలియజేశారు . ఈ శిక్షణ ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు మరియు సాయంత్రం 5:30 గంటల నుంచి 7:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ శిబిరంలో బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, వాలీబాల్ వంటి క్రీడాంశాల్లో మంచి నైపుణ్యం కలిగిన శిక్షకులచే ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రతి క్రీడలో సుమారు 20 నుంచి 25 మంది వరకు పాల్గొనేలా 25 రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఉద్యోగులు తమ పిల్లల పేర్లను నమోదు చేసుకోవడానికి ఏప్రిల్ 28 సాయంత్రం 5 గంటలలోపు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం సిఈఆర్ క్లబ్ లో స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ ని సంప్రదించాలని సూచించారు. అదే రోజు సాయంత్రం నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా పాల్గొనాలని కోరారు.

## వేసవి శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్: హరిత




అసిఫాబాద్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్: 25 ఉమ్మడి జిల్లా గిరిజన క్రీడాకారులు వేసవి శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో ఉమ్మడి జిల్లా గిరిజన విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి క్రీడల శిక్షణ శిభిరాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవితో కలిసి కలెక్టర్ హరిత ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా గిరిజన విద్యార్థుల కొరకు వేసవి క్రీడల శిక్షణ లో భాగంగా హ్యాండ్ బాల్, కబడ్డీ, అథ్లెటిక్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకోని క్రీడలలో రానించాలన్నారు. ఈ సందర్భంగా క్రీడ కారులకు క్రీడా దుస్తులు షులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి మదారి శేఖు, జి సి డి ఓ శకుంతల, ఎం సి ఓ ఉద్ధవ్, పాఠశాల హెచ్ ఎం సాయి బాభా , వ్యాయమ ఉపాద్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలపై కలెక్టర్ అంకిత్ సీరియస్

### నాలుగు రోజుల్లో పరిష్కారం తప్పనిసరి




కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 26(విజన్ ఆంధ్ర)వేసవికాలంలో త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను కఠినంగా ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్‌లైన్ వ్యవస్థ ఏర్పాటు చేసి, ప్రజలకు తక్షణ సేవలు అందించాలని సూచించారు.శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశంలో భద్రాచలం పి.ఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలిసి త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో నీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు, స్థానిక అధికారులతో సమన్వయంతో పని చేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటి ఎద్దడి ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బోర్‌వెల్లు, చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని స్పష్టం చేశారు.మోటార్లలో లోపాలు తలెత్తితే వెంటనే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి రోజు నీటి సరఫరా పరిస్థితిపై నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సమస్యలు తలెత్తిన 24 గంటల్లోపు పరిష్కరించాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.మండలాల వారీగా సమీక్షలో చర్ల, దుమ్ముగూడెం ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు అధికంగా ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్, పాల్వంచ (55), చర్ల (54), దుమ్ముగూడెం (55) సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరిస్తూ, నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. రానున్న మూడు నెలలు కీలకమని, ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్



భూపాలపల్లి జిల్లా : భూపాలపల్లి 25 ఏప్రిల్ (విజన్ ఆంధ్రభూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసుల వివరాలను సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు ఆదేశించారు.అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు నిలపాలని స్పష్టం చేశారు. జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.విధుల్లో అలసత్వం వహించినట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 252 జీ ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారి జిల్లా కలెక్టర్ హరిత



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్:25 జిల్లాలో 252 జి ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అంధ జేస్తామని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరం లో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి సమావేశానికి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026 సవత్సరము నకు గాను కమిటి ఆద్వర్యంలో మొదటి విడతలో 94 నూతన అక్రిడిటేషన్ కార్డులు మంజూరి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారి నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు కొరకు ధరఖాస్తు చేసుకున్నవారు 252 జి ఓ లో పేర్కొన్న అవసరమైన ధృవ పత్రాలను సమర్పించాలన్నారు. అనంతరం పత్రిక విలేకరుల సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత జనాభా గణన 2027 మే 11 నుండి ప్రారంబం కానున్న నేపద్యంలో జిల్లా వ్యాప్తంగా స్వీయ గణన కు ఏర్పాట్లు చేయడం జరిగిందని స్వీయ గణన ఏప్రిల్ 26 , నుండి మే 10 వరకు జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఇట్టి స్వీయ గణన లో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు , విద్యావంతులు , స్వచ్ఛంద సంస్థలు స్వీయ గణన లో తమ వివరాలను నమోదు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు. ప్రజలల్లో అవగాహనా కల్పించే దిశగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు ఈ స్వీయ గణన కార్యక్రమము ప్రజలకు తెలిసేలా చర్యలు తిసుకోవలన్నారు. ఈ ప్రక్రియ నిర్వహణకు 994 మంది ఎన్యుమరేటర్లు, 174 సూపర్ వైజర్లు, 1689 ఇళ్ళ బ్లాకు లను గుర్తించడం జరిగింది. ఈ ప్రక్రియ విజయ వంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. https://se.census.gov.in పోర్టల్ లో లాగిన్ అయి సులభంగా వివరాల నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ నోట్ ఘనంగా ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ఖమ్మం, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర)ఖమ్మం సహకార నగర్‌లోని బ్రెయినీ స్టార్స్ మాంటెస్సోరి స్కూల్‌లో ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీ జైనుల్ పాషా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ, విద్య అనేది పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నప్పటి నుంచే మంచి అలవాట్లు, విలువలు అలవరచుకోవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, వారిని మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలసి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలతో అందరిని అలరించారు. కార్యక్రమం

విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యనిలు ఉజ్మా, శైలజ, సునీత, ప్రశాంతి, నీలిమ, మాధవి, నాగమణి, నగిన, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పులివెందుల పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరైన సజ్జల భార్గవ్ రెడ్డి



పులివెందుల, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) వైసిపి పార్టీకి చెందిన సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు సజ్జల భార్గవ్ రెడ్డి శనివారం పులివెందుల పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి మురళి నాయక్ ఎదుట విచారణకు హాజరైనట్లు తెలిపారు గడచిన వైసిపి ప్రభుత్వం లో ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్,లపై సోషల్ మీడియాలో అసభ్యకరపోస్టులు పెట్టారని 2024 లో వర్ర రవీందర్ రెడ్డి, సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డి లపై, పులివెందుల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు ఆ యొక్క కేసు విషయమై నేడు పులివెందట పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరైనట్లు తెలిసింది

## గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం

### క్రమశిక్షణే ఆభరణం – విజయమే గమ్యం
### స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో

ఖమ్మం, ఏప్రిల్ 25 ( విజన్ ఆంధ్ర )గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం అని, ఖమ్మం జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యా సంవత్సరాన్ని అత్యంత క్రమశిక్షణతో, ఉత్తమ ఫలితాలతో పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో శనివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో మాట్లాడుతూ.. విద్యార్థులను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న జోనల్ ఆఫీసర్ అలివేలు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు, అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయ బృందానికి, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో వారు చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.వేసవి సెలవుల కోసం ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే కొత్త నైపుణ్యాలను



పెంపొందించుకోవాలని స్వేరో నెట్వర్క్ ఆకాంక్షిస్తుందన్నారు. సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేసేలా సముచిత మార్గదర్శకత్వం అందించాలని కోరారు. కొత్త లక్ష్యాలతో, రెట్టింపు ఉత్సాహంతో తదుపరి విద్యా సంవత్సరానికి సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎఈ సందర్భంగా స్వేరో జిల్లా కమిటీ తరుపున విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.

## శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల

### ఘనంగా నూక కిరణ్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు



విజన్ ఆంధ్ర (25) హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ అధికార ప్రతినిధి నూక కిరణ్ యాదవ్ జన్మదిన వేడుకలు హైదరాబాదులో అట్టాసంగా జరిగాయి, ఈసందర్భంగా బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు నల్గొండ జిల్లాకు చెందిన నాయకత్వం వారి ఆత్మీయులు పాల్గొని, కిరణ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో శక్తి వంచన లేకుండా ప్రజా సేవలో నిమగ్నమవుతు ఉన్నత శిఖరాలు అధిరో హించాలని కోరారు, ఈ సందర్భంగా నూక కిరణ్ యాదవ్ మాట్లాడుతూ ఎంపీ చామలకు మరియు తనను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

## ఘనపురం మండలం లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.



భూపాలపల్లి జిల్లా (విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 25 నియోజకవర్గంలోని గణపురం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన లబ్ధిదారులకు 47 మందికి 47,05,452/- రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని గణపురం, పరశు రాంపల్లి,గొల్లపల్లి,చల్పూర్ లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డి.ఎం సివిల్ సప్లై రాములు గారు, వ్యవసాయ శాఖ అధికారులు, డిసిఓ గారు, ఎమ్మార్వో, ఎంపీడీవో,స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 15 రోజుల్లోగా రైతుల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : 15 రోజుల్లోగా రైతుల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 4 నుండి 8వ తేదీ వరకు నిర్వహించే రైతు వారోత్సవాలలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఇప్పటివరకు రైతుగా నమోదు చేసుకొని వారిని గుర్తించి మే 10లోపు నమోదు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రైతు భరోసా, రైతు బంధు పథకాలు రైతులకు అందాలంటే తప్పనిసరిగా రైతు నమోదు చేపట్టాలనే విషయాన్ని రైతుల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డుతో అనుసంధానం అయ్యే విధంగా రైతులు నమోదు చేసుకునే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని వారోత్సవాల్లో భాగంగా చేపట్టవలసిన అంశాలపై కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతు నమోదు ప్రక్రియకు సంబంధించి రోజు తమ నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి రైతులకు వివరిస్తూ, ఇప్పటికీ ప్రభుత్వ పథకాలు పొందని వారిని గుర్తించి అందరికీ చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు,




తూనిక, తేమ యంత్రాలతో పాటు టార్పాలిన్, గోనె సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సన్న రకం వరిని సాగు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, సన్న రకం వరి సాగు 30 శాతానికి చేరే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం, ఉద్యానవన పంటలు, ఆయిల్ ఫాం సాగుకు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు నానో యూరియాను వాడే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అధికంగా యూరియా వాడడం వల్ల జరిగే అనర్థాలపై కూడా రైతులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు విత్తన నాణ్యత , నకిలీ, అనధికారిక పత్తి విత్తనాల నియంత్రణకై జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో 'టాస్క్ ఫోర్స్ బృందాల' ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, వ్యవసాయ అధికారి రాజరత్నం, డిహెచ్ఎస్ఓ సత్తార్, డిసిఓ నాగార్జున, డిఎంసిఎస్ మోహన్ కృష్ణ, డిసిఎస్ఓ సుదర్శన్, డివిఏహెచ్ఓ సదానందం, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## అంబారిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి) ప్రారంభం



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర)జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి)ను వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూమన తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో ఈరోజు అంబర్ పేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల విస్తరణలో భాగంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంబారిపేటతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది ప్రజలకు సానుభూతితో సేవలు అందించాలని సూచించారు. ఈ కేంద్రంలో అవుట్ పేషెంట్ సేవలు, ప్రసూతి సేవలు, టీకా కార్యక్రమాలు, ప్రాథమిక చికిత్సలు అందించబడతాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కూడా ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుభ్రత, పోషకాహారం, ఆరోగ్య నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలగేఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంబారిపేట గ్రామానికి మరియు పరిసర గ్రామాలకు ఈ పి. హెచ్.సి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించేందుకు తగిన సిబ్బంది, ఔషధాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇలాంటి సదుపాయం ఏర్పాటు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి సుజాత, డిప్యూటీ డి.ఎమ్. హెచ్.ఓ జైపాల్ రెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో శంకర్, స్థానిక సర్పంచ్ వేముల లక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేస్తా..

### ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

సూర్యాపేట ఏప్రిల్ 25 :(విజన్ ఆంధ్ర)సూర్యాపేట ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సూర్యాపేట జర్నలిస్టులు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని శనివారం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు అంతా ఏకతాటిపై ఉంటూ తమకు కావలసిన వాటిని సాధించు కోవాలని సూచించారు. తమకి అవసరం అయిన వాటిని అందిపుచ్చుకొని ప్రజలకు చేరాల్సిన సంక్షేమ పథకాలు అందించటంలో కృషి సల్పాలని కోరారు. ప్రస్తుతం జర్నలిస్టులకు అత్యవసరంగా కావలసింది ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం అని, అందుకోసం అవకాశం వచ్చినప్పుడు తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని



హామీ ఇచ్చారు. ఈ సమయంలో ఎమ్మెల్యేని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జె వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఐతగాని రాంబాబు, కోశాధికారి తల్లాడ చందన్,సీనియర్ జర్నలిస్టు మిక్కిలినేని శ్రీనివాస్ రావు, బొజ్జ ఎడ్వర్డ్,బుక్క రాంబాబు, ఊటుకూరి రవీందర్,అమరగాని నాగేందర్,రెబ్బ విజయ్,మామిడి శ్రవణ్ కుమార్, ఉయ్యాల నర్సయ్య,పెనుగొండ మల్లిఖార్జున్,మామిడి శంకర్,కంచర్ల సురేందర్,అజయ్,జంపాల ఉపేందర్,తండ వెంకన్న,వెంకన్న తదితరులు ఉన్నారు.

## గిరిజన చట్టాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించకూడదు.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ఏప్రిల్ 25;విజన్ ఆంధ్ర ప్రతినిధిశనివారం: జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ హక్కుల, పేసా, ఎల్.టి.ఆర్ చట్టాలపై ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, పోలీస్, అటవీ, రెవెన్యూ, అధికారులకు గిరిజన చట్టాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరై, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం రూపొందించిన అటవీ హక్కుల చట్టం, పేసా చట్టం, భూ బదిలీ నియంత్రణ ( ఎల్ టి ఆర్) చట్టాలపై అధికారులకు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి అవగాహనతో



చట్టాలను అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఐటీడీఏ ఏపీవో నాగోరావు, డిఆర్డిఏ పిడి చంద్రశేఖర్, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఫారెస్ట్, పోలీస్ అధికారులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా స్వీయ గణనను చేసుకోవాలి

### జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ఏప్రిల్ 25;విజన్ ఆంధ్ర ప్రతినిధిజిల్లాలోని అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులందరూ జనాభా స్వీయ గణనను చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జనగణన కార్యక్రమంలో భాగంగా మొదటి దశ అయిన గృహ లెక్కింపు , గృహ వసతి గణన 11.05.2026 నుండి 09.06.2026 వరకు నిర్వహించబడనుందని తెలిపారు. ఈ ప్రక్రియకు ముందుగా ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు స్వీయ లెక్కింపు సదుపాయాన్ని https://se.census.gov.in వెబ్ పోర్టల్ ద్వారా 26.04.2026 నుండి 10.05.2026 వరకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ గృహ, కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రజలుఇంటి సభ్యుల వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడానికి ఇది సులభమైన మరియు వేగవంతమైన విధానమని అన్నారు. మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ



పరికరం ద్వారానైనా నమోదు చేసుకోవచ్చని సూచించారు.స్వీయ లెక్కింపులో పాల్గొనడం ద్వారా జనగణన ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, బ్యాంకు ఉద్యోగులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు మరియు ఇతర వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరూ 26.04.2026 నుండి 10.05.2026 వరకు స్వీయ లెక్కింపులో తప్పనిసరిగా పాల్గొని జనగణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. ప్రకటనలో తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

### దొడ్డు రకం ధాన్యం సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశం

నిజామాబాద్, ఏప్రిల్ 25 :( విజన్ ఆంధ్ర) ఇందల్వాయి మండలం చంద్రాయణపల్లి, గన్నారంలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం సేకరణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం అమ్మకం విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీయగా, ఎలాంటి సమస్యలు లేవని రైతులు తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులు వేచిచూడాల్సిన పరిస్థితి తలెత్తకూడదని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని తూకం జరిపించి, వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా రవాణాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రాలలో ధాన్యం సేకరణలో జాప్యం చేయడం, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరిగితే, అకాల వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణ ప్రక్రియలో అలసత్వానికి తావు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని, దొడ్డు రకం సేకరణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. రైతులు ఏ దశలోనూ ఇబ్బందులకు గురి కాకుండా చూడాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో షామియానాలు, తాగునీరు వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. ట్యాబ్ ఎంట్రీలు సకాలంలో పూర్తయ్యేలా పర్యవేక్షణ జరపాలని, తద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ హితవు పలికారు. ధాన్యం సేకరణలో గన్నీ బ్యాగులు వంటి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. నిర్ణీత ప్రమాణాలకు లోబడి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేలా క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, డీ.ఎ.ఓ వీరస్వామి, ఎ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, ఎం.పీ.డీ.ఓ అనంత్ రావు తదితరులు ఉన్నారు.



## నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ఏప్రిల్ 25;విజన్ ఆంధ్ర ప్రతినిధిశనివారం :జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జిఓ ననుసరించి నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి



ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా అక్రిడిటేషన్ కోసం నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశం లో డిపిఆర్ఓ ఎం.డి. రఫిక్, డి ఎం ఎ సి కమిటీ సభ్యులుఎం.డి. షఫీ అహ్మద్, గడ్డం దేవేందర్,బి.పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న..... భీం రావ్ వాగ్మారే ను అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర) అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు భీంరావ్ వాగ్మారే ని అభినందించిన జిల్లా కలెక్టర్...శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దళిత రత్న బిరుదు పొందిన అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీంరావ్ వాగ్మారే ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అభినందించడం జరిగింది ఏప్రిల్ 14 రోజున హైదరాబాదులోని రవీంద్ర భారతి లో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భీంరావ్ వాగ్మారే కి ఆదిలాబాద్ జిల్లాలోని దళితులకు చేస్తున్న సేవను గుర్తించి దళిత రత్న బిరుదును ప్రధానం చేయడం జరిగింది ఇదే విషయమై శనివారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని కలిసి ఈ విషయమై ప్రస్తావించగా జిల్లా కలెక్టర్ ఇలాగే ఆదిలాబాద్ జిల్లాలోని దళితులకు మరిన్ని సేవలు అందించాలని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని చెప్పి భీంరావ్ వాగ్మారే ని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాదాసాహెబ్ జాబడే తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క రాందాస్ తదితరులు పాల్గొన్నారు

## యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న

**బోథ్ ఎమ్మెల్యే డా. అనిల్ జాదవ్**

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు డాక్టరేట్ అందజేత**

**ప్రజలకు చేసిన సేవ ఊహించని రీతిలో నిలబెట్టిన వైనం**


**ఆయన సేవే ఆయనను గుర్తించింది**

**ఆయన కష్టమే ఆయనను నిలబెట్టింది**




బోథ్ నియోజకవర్గం ,ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర) గిరిజన ఎమ్మెల్యేగా, గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న సేవలు, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న సందర్భాలు, ఎల్లప్పుడూ ప్రజల కోసం, ఎండనక, వాననక, నమ్ముకున్న ప్రజల కోసం దేన్ని లెక్క చేయకుండా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేసిన సేవలను గుర్తించిన, లియునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ లీడర్షిప్ డాక్టరేట్ ను అందజేసిందిఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన అవార్డు ప్రదర్శన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే డా. అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగుతూ వారి అభివృద్ధికి కృషి చేయడం ఆనందంగా ఉండేదని, ప్రజల్లో కలిసిపోయి ఉండటం ముందు నుంచి అలవాటని ఆ సేవలే శనివారం గుర్తించి డాక్టరేట్ తీసుకునే వరకు తీసుకొచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

## అదనపు కలెక్టర్ తో మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల భేటీ



నిజామాబాద్, ఏప్రిల్ 25 : (విజన్ ఆంధ్ర )నిజామాబాద్ జిల్లా నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు శనివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో శనివారం ఆయన ఛాంబర్లో భేటీ అయ్యారు. జిల్లా డీఎంఏసీ సభ్యులను పరిచయం చేసుకుని, వారికి సభ్యత్వ పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓకు అనుగుణంగా అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ విషయంలో కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పారదర్శకంగా ఈ ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. త్వరలోనే కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా ఆక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, డీఎంఏసీ సభ్యులు ఏ.నర్సింలు, ఆర్.భూపతి, జి. సాయి ప్రసాద్, సీ.హెచ్.జాన్సన్, ఎంఏ. మాజిద్, కే.రాందయానంద్, ఎండీ.గౌస్, ఎల్. బాల్ కుమార్, ఎస్. శ్రీకాంత్, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్రాక్‌డౌన్-1.0, వెలుగులోకి సైబర్ మోసాలు

**74 అనుమానాస్పద బ్యాంక్ ఖాతాల గుర్తింపు 12 కేసులు నమోదు**

**రూ.7 కోట్ల ,01 లక్ష ,83 వేల ,214 రూ.ల మోసం వెలుగులోకి**

**మ్యూల్ అకౌంట్ల ద్వారా గేమింగ్, బెట్టింగ్, ఫేక్ ట్రేడింగ్ మోసాలు**

**బ్యాంక్ ఖాతాలను ఇతరులకు, సైబర్ నేరగాళ్లకు ఇవ్వడం నేరమే**

**– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో శనివారం సాయంత్రం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన సేవ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని ఆపరేషన్ క్రాక్ డౌన్ 1 సంబంధించిన వివరాలను వెల్లడించారు, ఆదిలాబాద్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో "ఆపరేషన్ క్రాక్‌డౌన్-1.0"లో భాగంగా సైబర్ మోసాలు, ఆన్‌లైన్ గేమింగ్/బెట్టింగ్ లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పద బ్యాంక్ ఖాతాలపై జిల్లా వ్యాప్తంగా విశ్లేషణ నిర్వహించడం జరిగింది. ఈ పరిశీలనలో మొత్తం 74 మ్యూల్ అకౌంట్లు గుర్తించగా, వివిధ పోలీస్ స్టేషన్లలో 12 ప్రధాన కేసులు నమోదు చేయడం జరిగింది.
ఈ కేసుల్లో నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవడం జరిగింది.
రిమాండ్‌కు పంపబడిన వారు:



షెర్లా రాజవర్ధన్, పేట్లశ్రీ అక్షయ్, రాజేందర్, షేక్ సమీర్.
ఇతర కేసుల్లో గుర్తించిన నిందితులు:
అవేస్ ఖాన్, మడవి ఘనశ్యామ్, జాధవ్ సంతోష్, సురం ఆశమ్మ, జక్కుల ప్రవీణ్, సురం విశ్వేశ్వర్, రాథోడ్ మనోజ్, జి. ఆర్యన్ గౌడ్, జాధవ్ గోవర్ధన్, షేక్ సమీర్, చవాన్ గోపాల్.
గేమింగ్ యాప్స్, బెట్టింగ్ ప్లాట్‌ఫార్మ్లు, ఫేక్ ట్రేడింగ్, టాస్క్/రివ్యూ మోసాల ద్వారా అక్రమ డబ్బు మార్పిడి జరిపినట్లు విచారణలో వెల్లడైంది.
పోలీస్ స్టేషన్ వారీగా కేసులు నిందితుల వివరాలు
ఆదిలాబాద్ ×× టౌన్ పోలీస్ స్టేషన్
క్రైమ్ నెంబర్.152/2026 నిందితులు (రిమాండ్): షెర్లా రాజవర్ధన్, పేట్లశ్రీ అక్షయ్, రాజేందర్
క్రైమ్ నెంబర్.214/2026 నిందితుడు: షేక్ సమీర్ (తండ్రి: షేక్ నూర్)
ఆదిలాబాద్ × టౌన్ పోలీస్ స్టేషన్
క్రైమ్ నెంబర్.165/2026 నిందితుడు: అవేస్ ఖాన్ (తండ్రి: అంజాద్ ఖాన్)
క్రైమ్ నెంబర్.229/2026 నిందితుడు: జి. ఆర్యన్ గౌడ్
భీంపూర్ పోలీస్ స్టేషన్
క్రైమ్ నెంబర్.17/2026 నిందితుడు: మడవి ఘనశ్యామ్ (తండ్రి: విట్టల్)ఇచ్చోడ పోలీస్ స్టేషన్
క్రైమ్ నెంబర్.96/2026 నిందితుడు: జాధవ్ సంతోష్
తాంసి పోలీస్ స్టేషన్
క్రైమ్ నెంబర్.24/2026 నిందితురాలు: సురం ఆశమ్మ (భర్త: రాములు)
క్రైమ్ నెంబర్.29/2026 నిందితుడు: సురం విశ్వేశ్వర్ (తండ్రి: రాములు)
తలమడుగు పోలీస్ స్టేషన్
క్రైమ్ నెంబర్.57/2026 నిందితుడు: జక్కుల ప్రవీణ్ (తండ్రి: మహేందర్)
ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్.43/2026 నిందితుడు: రాథోడ్ మనోజ్ (తండ్రి: సకారం)నార్నూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్.26/2026 నిందితుడు: జాధవ్ గోవర్ధన్ (తండ్రి: గోవింద్) క్రైమ్ నెంబర్..27/2026 నిందితుడు: చవాన్ గోపాల్ (తండ్రి: రమేష్)దేశవ్యాప్తంగా నమోదైన ఎన్. సి .ఆర్ .పి. ఫిర్యాదులతో ఈ అకౌంట్లు అనుసంధానమై ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలను హెచ్చరిస్తూ తమ బ్యాంక్ ఖాతాలను స్నేహితులు, బంధువులు లేదా ఇతరులకు ఇవ్వడం కూడా నేరమని స్పష్టం చేశారు. అలా చేసిన వారిపై అరెస్ట్, ఖాతాల ఫ్రీజింగ్, ఎన్ సి ఆర్ పి లో నమోదు వంటి చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజలు తమ బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం /డెబిట్ కార్డులు, ఓటిపి , పిన్ వివరాలను ఎవరికీ పంచుకోవద్దని, ఆన్‌లైన్ గేమింగ్/బెట్టింగ్ లావాదేవీలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాలపై, మ్యూల్ అకౌంట్ హోల్డర్లపై, గేమింగ్‌కు సంబంధించిన అక్రమ ఆర్థిక లావాదేవీలపై ఆదిలాబాద్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఎస్ఐ గోపికృష్ణ, సిబ్బంది రియాజ్, మజీద్, త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సందేశంతో 'డోస్' షార్ట్ ఫిల్మ్ విడుదల

**పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర) సామాజిక అవగాహనకు దోహదపడే ఉద్దేశంతో రూపొందించిన 'డోస్' అనే షార్ట్ ఫిల్మ్ పోస్టర్ ను శనివారం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఉన్న సమస్యలను సృజనాత్మకంగా ప్రజలకు చేరవేసే సాధనంగా షార్ట్ ఫిల్మ్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి ప్రయోగాలు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ చిత్ర నిర్మాణానికి ప్రారంభం నుంచే సహకారం అందించిన షీ టీమ్ సభ్యులను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు. పోలీస్ శాఖ చేసే అవగాహన కార్యక్రమాలు మరింత ఫలవంతంగా, ప్రజలకు చేరువగా ఉంటాయని అన్నారు. చిన్న స్థాయిలో నిర్మితమైనప్పటికీ, 'డోస్' షార్ట్ ఫిల్మ్ బలమైన సామాజిక సందేశాన్ని కలిగి ఉందని దర్శక బృందాన్ని అభినందించారు. ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేస్తూ, సమాజంలో సానుకూల మార్పుకు




దారితీస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రజలందరూ ఈ షార్ట్ ఫిల్మ్‌ను వీక్షించి, తమ అభిప్రాయాలను తెలియజేయాలని చిత్ర బృందం కోరింది. క్రూ & కాస్ట్:అర్జున్ లింగాల, క్లిక్స్ ఆఫ్ రవి, లింగాల సిద్ధార్థ, పసుపుల దేవిదాస్, సంతోష్, లోకేష్, లోకల్ చంటి, తేజస్విని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కేంద్రం ఉచిత వేసవి శిక్షణ గోడపత్రికను విడుదల చేసిన కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర) వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బాల కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 27 నుండి మే 30 వరకు ప్రతిరోజు సాయంత్రం 4:30 నుండి 7:30 గంటల వరకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని, కూచిపూడి, జానపద నృత్యం, చిత్రలేఖనం, సంగీతం (లలిత, కర్ణాటక, హిందూస్తానీ), వాయిద్య పరికరాలు (తబల, హార్మోనియం, పియానో), కుట్లు-అల్లికలు మరియు మెహందీ వంటి అంశాలపై శిక్షణా అందించడం జరుగుతుందన్నారు. 5 నుండి 16 సంవత్సరాల లోపు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం గత సంవత్సం అక్టోబర్ 5వ తేదీన చెన్నైలోని సివెట్ కళాశాల మైదానంలో వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన



అంతర్జాతీయ కరాటే విన్యాసాల్లో ఆదిలాబాద్ జిల్లాకు చెందినమాస్టర్లు మిట్టు దత్తు, గాజుల జగన్నాథ్ రుషి పాల్గొని, 45 నిమిషాల పాటు నిరంతరాయంగా పంచ్‌లు కురిపించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించినందుకు గాను గిన్నిస్ బుక్ మెమంటోను కలెక్టర్ వారికి అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి గణేష్ జాదవ్, బాల కేంద్రం ప్రతినిధులు మెట్టు రవి, ఇతర ట్రైనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరాలతో విద్యార్థినుల్లో నైపుణ్యాల వెలికితీత: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర) విద్యార్థినుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వేసవి శిక్షణ శిబిరాలు చక్కని వేదికలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎం.జె.పి బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల విద్యార్థినుల కోసం 15 రోజుల పాటు ఏర్పాటు చేసిన 'ఆర్ట్ & స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్-2026' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థినుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి వేసవి శిబిరాలు చక్కని వేదికలన్నారు. స్వయం ఆసక్తితో ఈ శిబిరానికి హాజరైన సుమారు 400 మంది విద్యార్థినులను అభినందించారు. చదువుతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగా, వేద గణితం, వ్యక్తిత్వ వికాసం, క్రీడలలో శిక్షణ పొందడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎం.జె.పి పాఠశాలలు సాధించిన ఉత్తమ ఫలితాలను ప్రశంసించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థినిని ఉదాహరణగా చూపుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ శిబిరంలో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పౌష్టికాహారం, ఇతర వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన అత్యవసర మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్సిఓ శ్రీధర్, డిపిఎం శోభారాణి, ప్రిన్సిపాల్ కీర్తి, డిఈ సమ్మి రెడ్డి, సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ




నిజామాబాద్ ఏప్రిల్ 25:( విజన్ ఆంధ్ర ) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లోని కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని వినాయక్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ జండా ఉపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రాంతంలో వీధుల గుండా ర్యాలీలో దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రై డే, చిన్న ప్రాణులు పెద్ద ప్రమాదం, మనందరి పంతం మలేరియా అంతం, దోమలు పుట్టొద్దు దోమలు కుట్టొద్దు, నీటి నిల్వలను తొలగించండి, దోమతెరలను వాడండి, మన ఆరోగ్యం మన చేతుల్లో లాంటి అవగాహన కలిగించే నినాదాలు చేస్తూ తిరిగి పట్టణ ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకొనీ అక్కడ అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మలేరియా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తారీకు రోజున నిర్వహించుకుంటామని, ప్రజలందరూ దోమల నివారణలో భాగస్వాములు కావాలన్నారు, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం "మలేరియా ను అంతం చేసే దిశగా కృషి, ఇప్పుడు మనం చేయగలశీ, ఇప్పుడు మనం తప్పక చేయాలి" అనే నినాదంతో సంవత్సరం పొడుగునా మలేరియా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇల్లు, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వీధుల్లో ఉండే మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ త్రాగునీటి నల్లాలకి ఆన్ ఆఫ్ టూటీలను నిర్మించుకోవాలని ఇంటి చుట్టుపక్కల ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడ కూడా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ కిటికీలకు, డోర్లకు దోమతెరలను వాడాలని, జిల్లాలో గత ఐదు సంవత్సరాల నుండి మలేరియా వ్యాధి నమోదు కాలేదని కానీ దోమల ద్వారా వ్యాపించే ఇతర వ్యాధులు నమోదు అవుతున్నాయని డెంగీ లాంటి వాటిని కూడా నమోదు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు ఆశాలు గృహ సందర్శనలో జ్వర సర్వేను నిర్వహించి రక్తపూతలను పకడ్బందీగా సేకరించాలన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ఒకవేళ నమోదవుతే ఆ ఇంట్లో ఇంటి చుట్టుపక్కన నివసించే 100 ఇండ్ల వరకు యాంటీ లార్వెల్ స్ప్రే, కాంటాక్ట్ రక్త పూతల సేకరణ జరపాలని, ఫ్రైడే డ్రైడే నీ పకడ్బందీగా నిర్వహించాలని, పంచాయతీరాజ్, మునిసిపల్ ,మిగతా శాఖల సమన్వయశీతో కార్యక్రమాలు చేపట్టాలని ఇంటి చుట్టూ పాత టైర్లు, పగిలిన కుశీడలు, కుండీలు, ప్లాస్టిక్ గ్లాసులు, కొబ్బరి బొండాలు ,కొబ్బరి చిప్ప ల్లో మొదలగు వాటిల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సికందర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలత, ఏ ఎం ఓ సలీం, డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారులు, హెచ్ ఈ ఓ లు వెంకట్ రవి,గోవర్ధన్, నాగరాజు లింభారెడ్డి, రవి చందర్, పి హెచ్ ఎన్ సుకన్య, కిషన్, అశోక్ మధుసూదన్ శాంత కుమారి , పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**పనుల్లో నాణ్యత తో పాటు వేగం అవసరం..**

**ప్రజారోగ్య శాఖ అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా భేటీ...**

నిజామాబాద్ ఏప్రిల్25: ( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో కొనసాగుతున్న యూజీడి, వాటర్ వర్క్స్, ఇంటింటికి నల్లా కనెక్షన్లు తదితర పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజారోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులో వేగం పెంచాలని సూచించారు. అలాగే ఇంటి నుంచి డ్రైనేజీకి అనుసంధానం చేసే పైప్ లైన్ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. పనిచేసే బృందాల సంఖ్యను పెంచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో మొత్తం 91 కిలోమీటర్ల యూజిడి పనులు మంజూరైతే ఇప్పటివరకు సుమారు 30 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మరింత వేగంగా పనులు కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే అమృత్ 2 పథకం కింద 19 వాటర్ ట్యాంక్ లు మంజూరయ్యాయన్నారు. ఇందులో పలు ట్యాంక్ లు ఆయా దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇక అర్సపల్లి సమీపంలోని రామర్తి చెరువు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పనిపై అధికారులు శ్రద్ధ వహించాలని సూచించారు. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనుల్లో పురోగతి వేగంగా సాధించాలని తెలిపారు. పలుచోట్ల పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, వాటిపై ప్రత్యేకంగా దృష్టి సాధించాలని పేర్కొన్నారు. త్వరలోనే తాను పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానని అధికారులతో చెప్పారు. సమావేశంలో ప్రజారోగ్య శాఖ డీఈ నగేష్, ఏఈ లు వీణ, శివకృష్ణ శంకర్ పాల్గొన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంప్

**పోలీసులు మీకోసం లో భాగంగా సమ్మర్ క్యాంప్ ఏర్పాటు.**

**మే 4 నుండి 30 వరకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహణ.**

**ఆదిలాబాద్, నార్నూర్, బోథ్ ఇంద్రవెల్లి, ఇచ్చోడా 5 చోట్ల నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్**

**యోగ, కరాటే, పిఈటి, టేబుల్ టెన్నిస్, ఆర్చరీ, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ.**

**శనివారం నుండి దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్లలో రిజిస్ట్రేషన్.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (విజన్ ఆంధ్ర) పాఠశాలలో చదువుతున్న రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు మీకోసం లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసుల ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ప్రారంభమైన ఈ సమ్మర్ క్యాంపు నిర్వహణ రెండవ సంవత్సరం లో సైతం కొనసాగుతుంది. పాఠశాల విద్యార్థులకు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ అదిలాబాద్ మరియు ఇచ్చోడ, ఇంద్రవెల్లి, నార్నూర్, బోథ్ పోలీస్ స్టేషన్లో ఏక కాలంగా మే 4 నుండి 30 వరకు సమ్మర్ క్యాంప్ ఉచితంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కనీసంగా రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు వరకు చదువుతున్న విద్యార్థులు

ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. పాల్గొనవలసిన విద్యార్థిని విద్యార్థులు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో ఈనెల 30వ తేదీ లోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు నందు పోలీసులు విద్యార్థినీ విద్యార్థులకు కరాటే, యోగ, పిఈటి, వాలీబాల్, కబడ్డీ తో పాటుగా ఈ సంవత్సరం నూతనంగా టేబుల్ టెన్నిస్ మరియు ఆర్చరీ లాంటి క్రీడాంశాలలో శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ఉత్సాహం ఉన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవలసిందిగా సూచించారు. 5 ప్రాంతాలలో నోడల్ అధికారిగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి-(8712659961) ఉండనున్నారని తెలిపారు.

# మూడు ఉద్యోగాల్లో ఒకదానిపై ఎఐ ప్రభావం

**-వోక్సెన్ విశ్వవిద్యాలయం గ్లోబల్ అధ్యయనం**




హైదరాబాద్, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : కృత్రిమ మేధస్సు(ఎఐ) ఆధారంగా భారీ స్థాయిలో ఉద్యోగ వ్యవస్థ మార్పులకు భారత్ సిద్ధమవుతున్న వేళ, తాజా గ్లోబల్ అధ్యయనం కీలక విషయాన్ని వెల్లడించింది. సుమారు ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిలో 50 శాతం కంటే ఎక్కువ పనులను జనరేటివ్ ఎఐ ద్వారా అభివృద్ధి(ఆగ్మెంటేషన్) చేసే అవకాశం ఉందని వోక్సెన్ విశ్వవిద్యాలయం ఎఐ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. హేమచంద్రన్ కే శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇది భవిష్యత్తులో పని విధానాల్లో నిర్మాణాత్మక మార్పులకు దారి తీయనున్నదని సూచిస్తుందని అన్నారు. ఈ పరిశోధన అమెరికాలోని మిన్నెసోటా రాష్ట్ర ఉద్యోగ ధోరణులపై దృష్టి సారించినప్పటికీ, వేగంగా మారుతున్న భారత ఉద్యోగ మార్కెట్‌కు కూడా ఇది సమానంగా వర్తించనుందని తెలిపారు.

# శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల

**- ఘనంగా నూక కిరణ్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు**



విజన్ ఆంధ్ర (25) హైదరాబాద్ : రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ అధికార ప్రతినిధి నూక కిరణ్ యాదవ్ జన్మదిన వేడుకలు హైదరాబాదులో అట్టాసంగా జరిగాయి, ఈసందర్భంగా బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు నల్గొండ జిల్లాకు చెందిన నాయకత్వం వారి ఆత్మీయులు పాల్గొని, కిరణ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో శక్తి వంచన లేకుండా ప్రజా సేవలో నిమగ్నమవుతు ఉన్నత శిఖరాలు అధిరో హించాలని కోరారు, ఈ సందర్భంగా నూక కిరణ్ యాదవ్ మాట్లాడుతూ ఎంపీ చామలకు మరియు తనను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 76 వ ఆరాధన మహోత్సవాలు

**- ముఖ్య అతితీగా పాల్గొన్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**- ఆకర్షణగా నిలిచ్చిన ఎడ్లబండ్ల ప్రదర్శన**





అందోల్ /మెదక్ ఏప్రిల్ 25(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండల కేంద్రంలోని ప్రముఖ దివ్య ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల దేవాలయం 76వ ఆరాధన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటి పూజారులు మంత్రికి పూర్ణకుంభతో ఘనంగా స్వాగతం పలికారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని దర్శించుకున్నాను. సాయంత్రం జాతరలో ఎడ్లబండ్ల ప్రదర్శన ఆకర్షనియంగా నిలిచింది ఈ ప్రదర్శన చూడడానికి చుట్టుపక్కల గ్రామస్థులో పెద్దఎత్తున తరలించడం వచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబెర్ మున్నూరు కిషన్, డాక్టర్స్ సెల్ చైర్మన్ డా.రాజీవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, సీనియర్ నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు మన్నే భాస్కర్ దోర, మరెల్లి సంగమేశ్వర్, గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు పర్వీన్ చోటుమియా, ఆలయ కమిటీ అధ్యక్షులు పూర్ణ చందర్,మఠాదీపతి శివకుమార్ ఆచారి,ఏయంసి డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా,భద్ర రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు,గ్రామ అధ్యక్షులు చిదిరి కృష్ణ,పోలీస్ కృష్ణ,యువ నాయకులు చక్రపాణి, ఆనంద్, దేవేందర్, మహేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె విరమణతో ఆసిఫాబాద్ బస్టాండ్‌లో సంబరాలు

**కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క.**

ఆసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 25.2026




తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె విరమణ నేపథ్యంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సంబరాలు వెల్లివిరిశాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం ఆసిఫాబాద్ బస్టాండ్‌ను సందర్శించి ఆర్టీసీ కార్మికులతో కలిసి సంబరాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలిపిన సుగుణక్క, ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించడం అభినందనీయమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో జరిగిన చర్చల ఫలితంగా సమస్య పరిష్కారం సాధ్యమైందని పేర్కొన్నారు. కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేయడం, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై కమిటీ ఏర్పాటు చేయడం, గుర్తింపు సంఘాల ఎన్నికలకు అంగీకరించడం వంటి నిర్ణయాలు చారిత్రాత్మకమని తెలిపారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సుగుణక్క పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కు నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. కార్మికులు సంతోషంగా విధుల్లో చేరడం సంతోషకరమని, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సులు యథావిధిగా నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పరిపాలన ఉట్టిదేనా?

**- చింతకాని పీహెచ్‌సీలో సిబ్బంది రోజువారీ నిర్లక్ష్యం,**

**- ప్రభుత్వ ఆశయాలకు గండికొడుతున్న బాధ్యతా రాహిత్యం...**




చింతకాని, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం "99 రోజుల ప్రజా పరిపాలన" పేరుతో పారదర్శక, జవాబుదారీ పాలన అందిస్తామని చెబుతున్నా, చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా పీహెచ్‌సీలో ల్యాబ్ సిబ్బంది, ఏఎన్ఎంలు సమయపాలన పాటించకుండా విధులకు గైర్హాజరవుతున్నారని ఆరోపిస్తున్నారు. "ఇది ఒక్క రోజు సమస్య కాదు, ప్రతిరోజూ సిబ్బంది తీరు ఇంతే" అని స్థానికులు, రోగులు స్పష్టంగా చెబుతున్నారు. శనివారం ఉదయం 8 మంది సిబ్బంది రిజిస్టర్‌లో సంతకాలు చేసినా, మధ్యాహ్నం 1:38 నుంచి 2:05 గంటల మధ్య ఆసుపత్రిలో ఒక్క సిబ్బంది కూడా లేరని తెలిపారు. దీనిపై రోగులు స్థానికులు ప్రశ్నించగా "శనివారం హాఫ్ డే, ల్యాబ్ సిబ్బంది ఉండరు. చూసి చూడనట్టు వెళ్లాలి సార్" అని సూపర్‌వైజర్ చెప్పినట్లు బాధితులు వెల్లడించారు. కేవలం ఆసుపత్రి సిబ్బందికి సంబంధించిన అంశాలను సాకుగా చూపి విధులకు రాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 26 గ్రామ పంచాయతీలకు సేవలు అందించాల్సిన ఈ పీహెచ్‌సీలో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల బొప్పారం గ్రామానికి చెందిన ఓ రైతు ఇబ్బంది పడ్డాడు. వ్యవసాయ పనుల్లో కింద పడిపోయిన అతడిని పీహెచ్‌సీకి తీసుకువస్తే సిబ్బంది లేకపోవడంతో నొప్పితో గంటసేపు ఆసుపత్రిలోనే ఉండాల్సి వచ్చిందని ఖమ్మం నుంచి సిబ్బంది వచ్చేవరకు వేచి చూడాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు. ల్యాబ్ శాంపిల్స్‌ను ఖమ్మం నుంచి ప్రత్యేక టీం తీసుకెళ్తారని అధికారులు చెబుతున్నా, ఇక్కడి సిబ్బంది మాత్రం శాంపిల్స్ పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. షిఫ్ట్ ముగియకముందే ఏఎన్ఎంలు వెళ్లిపోవడం, తదుపరి సిబ్బంది రాకముందే ఆసుపత్రి ఖాళీగా ఉండటం ఇక్కడ రోజూ జరుగుతోందని వాపోతున్నారు. "ప్రభుత్వం 99 రోజుల ప్రజా పరిపాలన అంటుంటే, క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రజల సొమ్ము జీతాలు తీసుకుంటూ ప్రజలను పట్టించుకోవడం లేదు. అత్యవసర సమయంలో ఎవరైనా వస్తే ఏం చేయాలి ఇలాంటి నిర్లక్ష్యం వల్ల ప్రాణం పోతే బాధ్యత ఎవరిది అని రోగులు ప్రశ్నిస్తున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే స్పందించి, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పీహెచ్‌సీలో 24 గంటలూ వైద్య సేవలు అందేలా చూడాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# డంపింగ్ యార్డ్ కు ఏ మాత్రం తీసిపోని అంగన్వాడి కేంద్రం .


**- చూసి చూడనట్లు ఉన్న సంబంధిత అధికారులు.**



జూలూరుపాడు ఏప్రిల్ 26 (విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని గుండేపుడి గ్రామంలో ఉన్న మినీ అంగన్వాడి కేంద్రం డంపింగ్ యార్డు కు నిలువెత్తు నిదర్శనంగా కనబడుతుంది. గతంలో కూడా రెండు మూడు సార్లు పంచాయతీ సెక్రెటరీ కి విన్నవించుకోవడం జరిగింది ఈ విషయం గురించి కంటి తుడుపు గా పంచాయతీ పారిశుధ్య కార్మికులు చేత ఒకసారి అంతంత మాత్రంగా శుభ్రపరిచారు . ఆ తరువాత నుంచి అటువైపు తిరిగి చూసిన దాఖలాలు లేవు ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకపోయిన ఫలితం లేకపోగా పట్టించుకున్న సంబంధిత అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని లేరూ సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే ఉంటే చెత్త వల్ల రానున్న రోజుల్లో వర్షాలు కురవడం వల్ల అందులో నీరు నిలిచి దోమలు చేరే అవకాశం ఉందని తద్వారా అందులో చదువుతున్న చిన్న పిల్లలకు విష జ్వరాలు ప్రబిలే అవకాశం కూడా ఉంది అని గ్రామ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ సంబంధిత యంత్రాంగం దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మరొకసారి స్పష్టం చేశారు.

# మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు విస్తృతమైన అవగాహన అవసరము

**-సంగరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు**



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ :25) : జిల్లా వైద్య సిబ్బంది మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని సంగరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు అన్నారు. శనివారం నాడు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మలేరియా నిర్మూలనకై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ పారా మెడికల్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ సమావేశమును ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సంగరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ పాండు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన్నారు. ర్యాలీ స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయము నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం వరకు నిర్వహించినారు. అనంతరము జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయములో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వసంత రావు ఆధ్వర్యములో సమావేశమును ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ 25 ణ ప్రపంచ మలేరియా దినోత్సవము జరుపుతున్నామని ప్రాణాంతకమైన మలేరియా వ్యాధి బారిన పది చాలా మంది ప్రజలు అనారోగ్యం పాలవతున్నారని, కావున జిల్లా వైద్య సిబ్బంది మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించటానికి ప్రతి గ్రామములో ప్రతి అవసములో సమావేశాలు నిర్వహించాలని కోరారు. వర్ష కాలం ప్రారంభం నుండే పరిసరాల పరిశుభ్రత, నీరు నిలువ ఉండకుండ చూడటం, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించటం, దోమ తెరలు వాడటం వంటి చర్యల ద్వారా ప్రజలు మలేరియా బారిన పడకుండా ఉండవచ్చని, చాలి జ్వరం, తల నొప్పి, వొళ్ళు నొప్పులు వంటి లక్షణాలతో జిల్లాలో ఎవరైనా బాధపడుతున్నట్లైతే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వసంత రావు తెలిపారు. రక్త పరీక్షలు చేయించుకోవటం ద్వారా మలేరియా వ్యాధి అవునో కాదో నిర్ధారణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ప్రజలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట ద్వారా ఆరోగ్యం గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని, నర్సింగ్ విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా ఇంచార్జ్ మలేరియా అధికారి డా. ప్రవీణ్, జిల్లా ఆరోగ్య విద్యాధికారి శ్రీనివాస రావు, హెల్త్ ఎడ్యుకేటర్ మంగమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి వీరేశం ఇతర వైద్య సిబ్బంది, ఆందోల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. అనంతరము మలేరియా వ్యాధి పైన వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభచయిపించిన వారికి బహుమతులు అందచేసినట్లు డా. వసంత రావు తెలిపారు.


# కాగజ్ ఘట్ గ్రామా రూపురేఖలు మార్చేందుకు కృషి

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**- కాగజ్ ఘాట్ గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు కృషి**


**- కాగజ్ ఘాట్ గ్రామ సర్పంచ్ బాకారం శిల్పా రెడ్డి**

**- రూ.25 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 (విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో గ్రామాల్లో జోరుగా అభివృద్ధి పరుగులు పెడుతోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. శనివారం మంచాల మండలం కాగజ్ ఘాట్ గ్రామంలో రూ. 25 లక్షల రూపాలయలతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తోందన్నారు. ఉచిత బస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో ఎన్నో ఏండ్ల నుండి పెండింగులో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధిలో ముందుకు పోతున్నట్లు వివరించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నేర్పించడమే తమ సంకల్పమని చెప్పారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ బాకారం శిల్పా రెడ్డి మాట్లాడుతూ....గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపతి గళ్ళ మహిపాల్, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ, తహశీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో బాలశంకర్, వార్డు సభ్యులు కందుకూరి జంగయ్య, ఇర్ఫాన్, కందుకూరి నాగేష్, కొప్పు అండాలు, నిర్మల, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వంగలి ఇబ్రమ్, ధన్నే శ్రీశైలం, చెంచాలి అంజయ్య, వాజిద్, అతిక్ ,పంది రమేష్ యాట జంగయ్య, పంది వెంకటేష్, భాస్కర్, పరమేష్,శోభ, వంగలి రాజు, రాజశేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# మహాత్మా జ్యోతిరావు పూలే-సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి.



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 25.2026.కొమురం భీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం నార్లాపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జెండా ఆవిష్కరణ మరియు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, అనంతరం శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే , ఆ తర్వాత పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల నాయకులు, రాష్ట్ర,జిల్లా–మండల మాలి సంఘ నాయకులు మరియు నార్లపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# ఈనెల 26 నుండి ప్రారంభమవుతున్న స్వీయ గణనను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 ( విజన్ ఆంధ్ర ) : జనగణన ప్రక్రియలో భాగంగా ఈనెల 26 నుండి ప్రారంభమవుతున్న స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో, జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి చాహత్ బాజ్ పాయి ఆదేశాల మేరకు, జనగణన–2027లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్న స్వీయ గణనపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ఈ ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా లేదా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా పూర్తి చేయవచ్చన్నారు. స్వీయ గణన కోసం ముందుగా https://se.census.gov.in–ల లింక్‌ను ఓపెన్ చేసి, "Self Enumeration Login" వద్ద తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసి, క్యాప్చా నమోదు చేసి "ఎవతీఅటఎ &ూతీశీఏవవను" పై క్లిక్ చేయాలని తెలిపారు. అనంతరం కుటుంబ పెద్ద పేరు మరియు మొబైల్ నంబర్ నమోదు చేసి, వచ్చిన ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలని సూచించారు. లాగిన్ అయిన తరువాత జిల్లా, గ్రామం, పిన్‌కోడ్ వంటి వివరాలను నమోదు చేసి, గూగుల్ మ్యాప్ ద్వారా తమ నివాస స్థలాన్ని గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. కుటుంబానికి సంబంధించిన సుమారు 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అన్ని వివరాలు నమోదు చేసిన తరువాత వాటిని మరోసారి పరిశీలించి సమర్పించవచ్చని తెలిపారు. సమర్పణ అనంతరం 11 అంకెల ఐడి నెంబర్ జనరేట్ అవుతుందని, ఆ ఐడిని భద్రపరచుకోవాలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడి నెంబర్ చూపించినట్లయితే, వారు ధృవీకరించి ఫైనల్ చేస్తారని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని స్వీయ గణనలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ రామ్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# పాలెం వెంకన్న దేవాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ పూజలు...



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలెర్మెల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జీ.వి.శ్యాంప్రసాద్ లాల్ పూజలు నిర్వహించడం జెరిగింది.శ్రీ వెంకటేశ్వరస్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం ఆలయ బ్రాహ్మణులచే శాలువాతో ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు.అలాగే గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి, బాలస్వామి శాలువాలతో సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా, ప్రశాంతత ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, వేద బ్రాహ్మణులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను సందర్శించిన సర్పంచ్

**-సల్వాది కురుమయ్య**



నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 25 వేసవి కాలం గరిష్టంగా ఎండలు ఉండడంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు ఎలా జరుగుతున్నాయని తెలుసుకునేందుకు నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం పాపగల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి చిన్న బీరయ్యతోపాటు సర్పంచ్ సల్వాది కురుమయ్య ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఫీల్డ్ ఆఫీసర్ రేవలె మల్లయ్యను పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక కూలీలతో మాట్లాడుతూ వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉన్నాయని ఉదయాన్నే తొందరగా వచ్చి ఇచ్చిన సమయాన్ని పని పూర్తి చేయాలని చెప్పారు. మరియు పంచాయతీ కార్యదర్శి చిన్న బీరయ్య మాట్లాడుతూ వేసవికాలంలో అధిక శాతం గ్రామస్తులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.